## మంత్రి తుమ్మలను కలిసిన టిఎస్‌సిఎబి నూతన చైర్మన్, వైస్ చైర్మన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** టిఎస్‌సిఎబి చైర్మన్‌గా వరంగల్ డిసిసిబి అధ్యక్షుడు మార్నెని రవీందర్‌రావు, రంగారెడ్డి జిల్లా డిసిసిబి అధ్యక్షుడు కొత్త కుర్మా సత్తయ్య టిఎస్‌సిఎబి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన చైర్మన్, వైస్‌చైర్మన్‌లు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి వీరు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం



**ప్రజాపక్షం/హయత్‌నగర్ :** సిఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతోమంది పేదలకు లబ్ది చేకూరుతుందని ఎల్‌బి నగర్ ఎంఎల్‌ఎ సుదీర్‌రెడ్డి అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని వీవీనగర్‌లో ఉంటున్న చంద్రవతి కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. స్పందించిన సుదీర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయించారు. మంజూరు అయిన 1,50,000 ఎల్.ఓ.సీ.చెక్కునె సోమవారం బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, ఆనంతుల రాజిరెడ్డి, ఛాతిరి మధు, సాగర్ పాల్గొన్నారు.




అట్లాంటాలో జరిగిన ఆటా 2024లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన ఆటా సభ్యులు

## సమస్యలు పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్‌కు వినతి



**ప్రజాపక్షం/వనస్థలిపురం :** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లోని శ్రీపురం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని హయత్ నగర్ సర్కిల్ జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యను సోమవారం శ్రీపురం కాలనీ ఫేస్ 2, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతి పత్రం అందచేశారు. కాలనీలోని అనేక సమస్యలు ఉన్నప్పటికీ పరిష్కరించడంలో అధికారులు చొరవ తీసుకోకపోవడం బాధాకరమని కాలనీ సంక్షేమవాసులు మంచినీటి సమస్య, భూగర్భ డ్రైనేజీ, వీధి లైట్లు సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్పందించి సమస్యలపై అధికారులతో సమీక్షించి ప్రణాళిక రూపొందించి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పాశం కోశాధికారి కొప్పుల జంగయ్య గౌడ్ ఉపాధ్యక్షులు సికిందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నరసింహారెడ్డి, అడ్వైజర్ కళ్ళు విష్ణువర్ధన్ రెడ్డి, కామ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా డే దినోత్సవం



**ప్రజాపక్షం /హైదరాబాద్ :** అంతర్జాతీయ మహిళా సాధికారత యోగా డే దినోత్సవాన్ని సోమవారం ఉప్పల్, మేడ్చల్, హైదరాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల యోగా శిక్షకులు కరుణాకర్ రావు పాఠశాలల్లోని మహిళా ఉపాధ్యాయులందరికీ కూడా యోగాసనాలను చేయిస్తూ అందరిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవెండ్ బ్రదర్ జోసఫ్ పసల మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో యోగా అనేది ప్రధాన పాత్రను పోషిస్తుందన్నారు. మనిషి మానసిక, శారీరక వికాసానికి యోగ ఎంతగానో దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ యోగ పట్ల అవగాహన పెంచుకోవాలని సందేశాన్నిచ్చారు.

## అశ్విని ఆంజనేయులు జన్మదినం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కర్పూరి ఠాగూర్ సామాజిక సేవ వ్యవస్థాపక అధ్యక్షులు అశ్విని ఆంజనేయులు జన్మదిన వేడుకలను తన ఆత్మీయులతో కలిసి సోమవారం వనస్థలిపురం బియన్ రెడ్డి నగర్‌లోని శాంతి నికేతన్ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆశ్రమ పాఠశాల దివ్యాంగుల సమక్షంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం దివ్యాంగులకు పండ్లు పంపిణీ అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు బాలేశ్వర్, పాండు యాదవ్, నాగరాజు, విజయ్ కుమార్, నరసింహులు, దేవేందర్, అరుణ్ కుమార్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

మంత్రి సీతక్కకు వినతి



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఏర్పాటు చేయడంతోపాటు ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకొని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ.600 ఎలాంటి కోతలు లేకుండా ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించడంతో పాటు తగిన మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కూలీలకు పని ముట్లతోపాటు మంచినీటి సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, సీనియర్ మెట్లు కావలి ఆంజనేయులు, శంకర్‌కన్నా, అంజయ్య, మల్లేష్, రమేష్, కె.రాజులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసిలో ప్రజావాణి ప్రారంభం

### ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి
### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున మూడు నెలల తర్వాత తిరిగి ఈ నెల 10వ తేదీన సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆమ్రపాలి కాటా ప్రజల నుండి విన్నపాలు స్వీకరించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జిలను వారికి అందచేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున జిహెచ్‌ఎంసిలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం యథావిధిగా కొనసాగుతుందన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 27 విన్నపాలు వచ్చాయని దాంతో పాటు ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 8 విన్నపాలు వచ్చాయని, వీటన్నింటినీ వారంరోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్యలను సకాలంలో పరిష్కరించని పక్షంలో సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ ఆమ్రపాలి మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ఆస్తిపన్నులకు సంబంధించిన విన్నపాలు వచ్చిన నేపథ్యంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజావాణి విన్నపాలను అధికారులు నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు కె.శ్రీవాత్సవ, శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీత రాధిక, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, యాదగిరి రావు, చీఫ్ సిటీప్లానర్ రాజేంద్ర ప్రసాద్ నాయక్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, చీఫ్ ఎంటమలాజిస్ట్ డాక్టర్ రాంబాబు, చీఫ్ వాల్యువేషన్ అధికారి మహేశ్ కులకర్ణి పాల్గొన్నారు. నాలాల్లో పూడికతీత పనులు సరిగ్గా జరగడంలేదని మల్కాజిగిరి బిజెపి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వర్షాకాలంలో వరదలు ముంచెత్తే ప్రమాదం ఉందని, ముందుగానే పూడికతీత పనులు చేయాలన్నారు.

### ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు : గాయంత్రి

తమ నివాసం పక్కనే నిబంధనలకు విరుద్ధంగా సెట్ బ్యాంక్ స్థలం వదలకుండా బహుళ అంతస్తుల భవనం నిర్మించారని, ఈ విషయంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని శేరిలింగంపల్లి జోన్‌కు చెందిన గాయంత్రి తెలిపారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఆమె బోరున విలపించారు. తనకు 250 గజాల స్థలం ఉందని, దాని పక్కనే 300 గజాల స్థలం ఉంటే, 700 చదరపు గజాల స్థలం ఉన్నట్లు అక్రమ పద్ధతిలో అనుమతులు పొందారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా 7 అంతస్తులు నిర్మించారని తెలిపారు. ఈ విషయంపై తాను సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అక్రమంగా నిర్మించిన భవనంలో హాస్టల్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేసినందుకు సదరు భవన యజమానులు తనపై పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదులతో కేసు నమోదు చేయించారని వాపోయారు. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని, నివాస గృహం కోసం అనుమతులు తీసుకొని, హాస్టల్ ఏర్పాటు చేయడాన్ని నిరోధించాలని కోరారు. ఆమె నుంచి ఫిర్యాదు తీసుకున్న మేయర్ చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.



## బలహీనవర్గాల ఆశాజ్యోతి టికెఆర్

చల్లా నరసింహారెడ్డి




**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నిస్వార్థపరుడు, నిగర్వి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం టికెఆర్ కళాశాలలో నిర్వహించిన తీగల కృష్ణ రెడ్డి జన్మదిన డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టికెఆర్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సిద్ధార్థ , మీర్పేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదిరెడ్డి, సురేందర్ రెడ్డి, విజయ్ రెడ్డి, పైల్లా శేఖర్ రెడ్డి, సొంటే వెంకటేష్, కాల కుమార్, పరశురాం, సంతోష్, మురళి గౌడ్, సుభాష్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నీరు నిలిచే ప్రాంతాలు గుర్తించాలి

### తక్షణం నివారణ చర్యలు చేపట్టాలి
### జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డివిజన్‌ల వారిగా నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి, తక్షణం చర్యలు తీసుకోవాలని జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాకాల ప్రణాళికపై ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో జలమండలి ఎం.డి. సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌ల వారిగా నీరు నిలించే ప్రాంతాలను గుర్తించాలన్నారు. నీరు నిల్వ లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్‌లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పని ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు, డీప్ మ్యాన్ హోల్స్‌కు గ్రిల్స్ ఉండేలా చూసుకోవాలన్నారు. గిల్స్ బిగింపు పనులు పెండింగ్‌లో ఉంటే, వాటిని వెంటనే పూర్తి చేయలన్నారు.కలుషిత నీటిపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యమివ్వాలన్నారు.ప్రజావాణి, సోషల్ మీడియాల్లో వచ్చే ఫిర్యాదులపై దృష్టి సారించాలన్నారు. వర్షాకాలంలో కలుషిత నీటి సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున, అధికారులు తగు మోతాదులో క్లోరిన్ శాతం ఉండేలా చూసుకోవాలన్నారు.

**చలివేంద్రాల కొనసాగింపు...** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాల్ని కొనసాగించాలని ఎండి స్పష్టం చేశారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఆస్పత్రులు, బస్టాండ్లు లాంటి ప్రాంతాల్లో చలివేంద్రాల కొనసాగింపునకు నిర్ణయం తీసుకున్నారు. నిత్యం జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో తాగునీరు అందించాలన్నారు.

**రెవెన్యూపై ఆరా...** బోర్డు రెవెన్యూ కలెక్షన్‌పై డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్‌ను ఎం.డి. వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌ల వారీగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు పరిశీలించారు. ఎప్పటికప్పుడు బిల్లులు వసూలు చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. గృహ వినియోగదారులతో పాటు, వాణిజ్య కనెక్షన్లపై ఫోకస్ చేయాలన్నారు. ముఖ్యంగా మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంతో కాలంగా బిల్లులు చెల్లించని వినియోగదారులతో ఫోన్ చేసి మాట్లాడాలని సూచించారు. పెండింగ్ బిల్లులున్న ప్రభుత్వ కార్యాలయాల అధిపతుల్ని కలిసి, వసూలు చేసుకోవాలని వివరించారు. సమీక్షలో ఆపరేషన్స్ డైరెక్టర్1 అజ్మీరాకృష్ణ, ఆపరేషన్స్ డైరెక్టర్2 స్వామి, సిజిఎంలు, జిఎంలు, అధికారులు పాల్గొన్నారు.

## రైల్వేప్రయాణికుల భద్రతపై దృష్టి

### జిఎం అరుణ్ కుమార్ జైన్
### రైళ్ల కార్యకలాపాల నిర్వహణ, భద్రత, సమయపాలనపై సమీక్ష




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రైల్వే ప్రయాణికుల భద్రతపై దృష్టి పెట్టాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కోరారు. రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత, సమయపాలనపై తీసుకోవలసిన చర్యలపై ఆయన సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో వివిధ శాఖల ప్రధానాధిపతులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ ఆర్. ధనంజయులు తోపాటు సికింద్రాబాద్ , హైదరాబాద్ , విజయవాడ , గుంతకల్లు , గుంటూరు, నాందేడ్ మొత్తం 6 డివిజన్ల డివిజనల్ రైల్వేమేనేజర్లు (డిఆర్‌ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం అరుణ్ కుమార్ జైన్ జోన్‌లో రైలు రాకపోకల భద్రతపై సమీక్షించారు. రైళ్లను సురక్షితంగా నడిపేందుకు భద్రతకు సంబందించిన విధివిధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు , పర్మినెంట్ వే మెయింటెనెన్స్ సిబ్బంది, రన్నింగ్ సిబ్బందిని క్రమం తప్పకుండా భద్రతపై కౌన్సిల్ నిర్వహించాలని ఆయన సూచించారు. ఇంజినీరింగ్, మెకానికల్, సిగ్నలింగ్ పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యతపై ఆయన పలు సూచనలు చేశారు. తదనంతరం మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైలు సమయపాలనపై చర్చను కొనసాగిస్తూ సమయ పాలనను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. కొన్ని ప్రాంతాల్లో రైళ్ల జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు లోతుగా విశ్లేషణ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వేగ నియంత్రణల విధింపుపై సమీక్షించిన ఆయన రైళ్ల సగటు వేగాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిఎం అరుణ్ కుమార్ జైన్ సిబ్బంది పని వేళలపై చర్చిస్తూ భద్రతకు సంబందించిన సిబ్బందికి సమయానుసారం విశ్రాంతిని ఖచ్చితంగా ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని డివిజినల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు.

## విద్యార్థుల్లో సమానత్వం కోసమే ఏకరూప దుస్తుల పంపిణీ

షాద్‌నగర్ ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్


**ప్రజాపక్షం/షాద్‌నగర్:** విద్యార్థుల్లో సమానత్వం నింపడం కోసమే ప్రభుత్వం ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తుందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఫరూఖ్‌నగర్ మండలానికి మొత్తం 18వేల ఏకరూప దుస్తులు అవసరం ఉన్నప్పటికి మొదటి విడుతగా వేల ఏకరూప దుస్తులు వచ్చాయని, వాటిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరగుతుందని వివరించారు. మిగతా దుస్తులు త్వరలోనే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూరల్ ఏరియాలోని 73పాఠశాలలతోపాటు అర్బన్ ప్రాంతాల్లోని 25పాఠశాలలకు ఏకరూప దుస్తులను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని విధాల ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలతోపాటు యూనిఫాం, నోట్ పుస్తకాలను అందిస్తుందని వివరించారు. తల్లితండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఓ శంకర్ రాథోడ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, బాలరాజు గౌడ్, వెంకటరమణ, సురేష్‌కుమార్, కాంగ్రెస్ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి, ఏపిఎం నాగేష్ పాల్గొన్నారు.



## గ్రామదేవతల ఆశీస్సులతో అభివృద్ధి

ఎంఎల్‌సి నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/కొత్తూరు:** పల్లె ప్రజలపై గ్రామ దేవతల అశీస్సులు ఉంటేనే ఆ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎంఎల్‌సి నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం నందిగామ మండల పరిధిలోని మొదళ్ళగూడ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టించి ఏడాది అయినా సందర్భంగా గ్రామంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవార్లకు బోనాలను నైవేద్యాంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల అశీస్సులు ఉంటేనే ఆ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంతోపాటు అన్నదాతలు, ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉంటారని వివరించారు. గ్రామ దేవతలను ఎప్పుడు విస్మరించరాదని, నిత్యం పూజలతో కొలిచేందుకు ప్రజలందరు కృషి చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థలతో పాటు గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. యువతకు పెద్ద పీట వేసేందుకు తాను ఎల్లప్పుడు ముందుంటానని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువచ్చేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు కాట్న మాధవి, మాజీ ఉప సర్పంచులు సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి, నేతలు రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

**ప్రజాపక్షం/షాబాద్ :** నకిలీ విత్తనాలు అమ్మితే షాపు డీల్లర్‌ల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి వెంకటేశం అన్నారు. సోమవారం షాబాద్ మండలంలోని యోగేశ్వర ట్రేడర్స్, చిన్నారి కృష్ణ, అన్నదాత, జేకే, కిసాన్ పర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకటేశం మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు ఎలాంటి ఇబ్బంది లేకుండ సకాలంలో అందించాలని తెలిపారు. విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు అమ్మితే రైతులు వెంటనే వ్యవసాయ కార్యాలయంలో పిర్యాదు చేయాలన్నారు. మండలంలోని రైతులందరూ తప్పని సరిగా మండల వ్యవసాయ అధికారులకు సహకరించాలని కోరారు. వ్యవసాయ అధికారులు రైతుల సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు.

## ఆన్‌లైన్ పోర్టల్‌లో అర్జీలు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత నిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ కె.శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 79 ఫిర్యాదులు అందాయి. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో తాత్కాలికంగా వాయిదా వేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ శశాంక సోమవారం నుంచి పునరుద్ధరింపజేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ శశాంకతోపాటు అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి, డిఆర్‌ఓ సంగీతలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేసి, తదనంతరం పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాకు సంబంధించి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పంపించడం జరుగుతోందని, అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట, వెంట పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. రిజిస్టర్‌లో నమోదు చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగింది, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు,మండల అధికారులు,మున్సిపల్ అధికారులందరు రావాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి, పెన్షన్ల కోసం వినతి



**ప్రజాపక్షం / మహబూబ్ నగర్ ప్రతినిధి :** ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని ప్రజల చేత స్వయంగా అర్జీలు స్వీకరించారు. అర్జీలు ఇచ్చిన వారి సమస్యలను ఆయన సావధానంగా విన్నారు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తక్షణం పరిష్కారం అయ్యే సమస్యలకు ఆయన వెంటనే పరిష్కారించారు. డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, పెన్షన్లు పైన ప్రజలు ఎమ్మెల్యే అత్యధిక అర్జీలు అందజేశారు. వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ వల్ల కొన్ని రోజులుగా ప్రజల యొక్క అర్జీలు తీసుకోలేక పోయామని, ఇకనుంచి ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల్ని పరిష్కారించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## 14 కందూరులో ఇసుక వేలం పాట

**ప్రజాపక్షం / అడ్డాకుల :** మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం కందూరు గ్రామ శివారులోని 30 కామ్ అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేయడం జరిగింది. ఇట్టి దంప్ చేసిన ఇసుకను బహిరంగ వేలం చేయుటకై ఈనెల 14వ తేదీన ఉదయం 11 గంటలకు తాహసిల్దార్, అడ్డాకుల కార్యాలయం నుందు బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గల వారు టోకెన్ అడ్వాన్స్ రూ. 2000 డిమాండు డ్రాఫ్టు రూపంలో పేరున ఎస్‌బిఐ లోడిడి కట్టి ఈ నెల 14 వ ఉదయం 11 గంటలలోపు తాహసిల్దార్, అడ్డాకుల కార్యాలయం నుందు సమర్పించవలెను. వేలంను దక్కించుకున్న వ్యక్తి 2000 మినహాయించి మిగతా మొత్తంను చెల్లించవలెను. ప్రభుత్వ నియమం ప్రకారం వేలం పాట యొక్క కనీస ధర రూ. 18,408 గా నిర్ణయించడమైనది. వేలం పాట మొత్తానికి 5 శాతం జిఎస్ టి కూడా చెల్లించవలెను. ఆసక్తి కలవారు తేది. 14.06.2024 ఉదయం 11 గంటలలోపు తహసీల్దార్, అడ్డాకుల తాసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బొడ్రాయి రెండో వార్షికోత్సవం



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ఊర్కొండపేటలో శ్రీక్రోధినామ సంవత్సరంజేష్ట్యమాసం శుక్లపక్షంచవితి సోమవారం గ్రామ అర్చకులు సిరివెల్లిదత్తాత్రేయశర్మ, శ్రీనుశర్మ ఆధ్వర్యంలో బొడ్రాయి, నాగులు, పోతు రాజుదేవతల రెండోవార్షికోత్సవ కార్యక్రమాలలోభాగంగా గ్రామపెద్దల సమక్షంలో గణపతిపూజ, పుణ్యహవాచనం, 11కలశాలతో గ్రామమహిళలతో బొడ్రాయికి జలాభిషేకం, బొడ్రాయి అలంకరణపూజ కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 5గంటలకు గ్రామ మహిళా ఆడపడుచులతో బొడ్రాయి దేవతకి బోనాలు సమర్పిస్తారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు , గ్రామమహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య




**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ప్రైవేట్ పాఠశాలల్లోకన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విశాలమైన తరగతిగదులతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని మండల విద్యాధికారి చంద్రుడు అన్నారు. మండల విద్యావనరుల కార్యాలయంలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూపదుస్తులను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ , ఏకరూప దుస్తులతోపాటు రుచికరమైన మధ్యాహ్నబోజనం రాష్ట్రప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచేత బోధించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకటయ్య, ఏపిఎం అరుణ, సిఆర్‌పిలు రమేష్‌రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల నృత్యం



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రతిభాపురస్కారాల కార్యక్రమంలో స్వర్ణభారతి కళానిలయం కల్వకుర్తి చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అతిథులను ప్రేక్షకులను అలరింపచేశారు. అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణరాష్ట్ర మాతృగీతానికి చేసిన నృత్యం, కూచిపూడినృత్యాలు ఆహుతులను కట్టిపడేశాయి. దేవసేన కమీషనర్ డైరెక్టర్ తెలంగాణస్కూల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జయప్రకాష్ నారాయణ్, బుర్రావెంకటేశం, ప్రిన్సిపాల్ సెక్రటరీ విద్యాశాఖ, కొర్పొలు లక్ష్మారెడ్డి, సిజిఆర్‌చైర్మన్ కొర్పొలు లీలాలక్ష్మారెడ్డి, సిజిఆర్ ప్రెసిడెంట్ రవీందర్, వందేమాతరంఫౌండేషన్ వ్యవస్థాపకులు యద్మమాధవరెడ్డి, వందేమాతరం రాష్ట్రకార్యదర్శి పాల్గొన్నారు.

## పర్మిషన్ల పేరుతో అక్రమ ఇసుకదందా

**ప్రజాపక్షం/వంగూర్ :** పర్మిషన్లపేరుతో అక్రమ ఇసుకదందా కొంతమందిదళారులు దుందుభి పరివాహకప్రాంతమైన డిండిచింతపల్లి,మిట్ట సదగొడు ,ఉల్పలపోతారెడ్డిపల్లి గ్రామాలలో యధేచ్ఛగా నడుపుతున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సామాన్యుడు ఇల్లుకట్టుకోవాలంటే సవాలక్ష కారణాలు అడుగుతున్న అధికారులు అక్రమ ఇసుకవ్యాపారంచేస్తే దళారులకు కొమ్ముకాస్తున్నారని మండిపడుతున్నారు. పర్మిషన్లపేరుతో ప్రభుత్వ పనులకు అనుమతిస్తే దళారులు ఇదే అదునుగాభావించి పట్టణాలలో విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారు. పోలీస్, మైనింగ్, రెవెన్యూఅధికారులు తమకేమిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అడ్డుకట్టలువేయకపోతేదళారుల ఆగడాలు మితిమీరిపోతాయంటున్నారు.

# పథకాల అమలుకు నిధులేవి?

**ప్రజాపక్షం/అమరావతి:** ఆంధ్రప్రదేశ్ (ఎపి) ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్న తెలుగు దేశం పార్టీ (టిపిడి) అధినేత నారా చంద్రబాబు నాయుడు కోసం సమస్యల తో'రణం' ఎదురుచూస్తున్నది. ఇప్పటికే ఎపి అప్పుల ఊబిలో కూరుకుపోయింది. దీనికితోడు టిడిపి అసెంబ్లీ ఎన్నికల సమయంలో 'సూపర్ సిక్స్' పేరుతో ప్రకటించిన పథకాలకు అదనపు నిధులు అవసరమవుతాయి. ఆదాయం తక్కువ.. ఖర్చులు ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో, పథకాలకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారు లేదా ఎలా సమకూరుస్తారన్నది ప్రశ్న. జులై ఒకటో తేదీనాటికి సోషల్ పెన్షన్ పథకం కోసం 4,500 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. ఈ పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న రూ. 3,000 మొత్తాన్ని రూ. 4,000లకు పెంచనున్నట్టు టిడిపి తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అంతేగాక, అధికారంలోకి వస్తే, ఏప్రిల్ నుంచి ఈ పెంపును అమలు చేస్తామని కూడా స్పష్టం చేసింది. అంటే, జూన్ వరకూ రూ. 3,000 చొప్పున తీసుకున్న వారికి, జులైలో అదనంగా మరో రూ. 3,000 అందుతాయి. ఈ అరియర్స్‌ను కూడా లెక్కలోకి తీసుకుంటే, జులై ఒకటో తేదీ నాటికి సోషల్ పెన్షన్ పథకానికే రూ. 4,500 అవసరం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు రూ. 6,000 కోట్లు ఖర్చు చేయాలి. అంటే, జులై ఒకటో తేదీ నాటికి కేవలం జీతాలు, సోషల్ పెన్షన్ కోసం రూ. 10,000 కోట్లు ఖర్చవుతుందని పేరు వెల్లడించానికి ఇష్టపడని సీనియర్ అధికారి ఒకరు పిటిఐకి చెప్పారు. జీతాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు, వడ్డీల రూపంలో ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.1.30 లక్షల కోట్లు అవసరమని పేర్కొన్నారు. కాగా, రిజర్వ్ బ్యాంక్ వెబ్‌సైట్‌లో




ఉంచిన వివరాల మేరకు, ఆంధ్రప్రదేశ్ అప భుత్వం ఈనెల 11వ తేదీ, మంగళవారం సుమారు రూ. 2,000 కోట్ల విలువైన సెక్యూరిటీలను వేలానికి పెట్టనుంది. అయితే, ఈ మొత్తం కనీసం సోషల్ పెన్షన్ స్కీమ్‌కు కూడా సరిపోదు. అదే విధంగా ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీని కూడా టిడిపి సర్కారు మేనిఫెస్టోలో చేర్చింది. ప్రస్తుతం ఆర్‌టిసికి ఏటా 450 నుంచి 500 కోట్ల రూపాయల మేర ఆదాయం టికెట్ల ద్వారా లభిస్తున్నది. మొత్తం ప్రయాణికుల్లో మహిళలు 35 నుంచి 40 శాతం వరకూ ఉంటారని అంచనా. ఉచిత ప్రయాణం అమలైతే, బస్సుల్లో తిరిగే మహిళల సంఖ్య ఇంకా పెరుగుతుంది. ఇప్పటికే ఇలాంటి పథకం తెలంగాణలో అమలవుతున్నది. అక్కడి టిఎస్‌ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలు 50 శాతం ఉంటారని అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంటే, ఎపిఎస్‌ఆర్‌టిసికి వస్తున్న ఆదాయం త్వరలోనే 40 నుంచి 50 శాతం తగ్గడం ఖాయం. 'సూపర్ సిక్స్' కింద విద్యార్థులకు ఏటా రూ. 15,000 ఇస్తామని టిడిపి తన మేనిఫెస్టోలో పేర్కొంది. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 'అమ్మ ఒడి' పేరుతో అమలు చేసిన ఈ పథకానికి రూ. 6,500 ఖర్చు అయ్యేది. ఈ పథకం కింద లబ్ధిదారుల సంఖ్యపై ఉన్న పరిమితిని తొలగించనున్నట్టు చంద్రబాబు ఇది వరకే ప్రకటించారు. దీనితో, ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం పొందేందుకు మరికొంత మంది దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం ఖర్చు పెరగవచ్చు. ప్రతి ఇంటికీ ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, రైతులకు ఏటా రూ. 20,000 చొప్పున సాయం అందిస్తామని కూడా టిడిపి తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. ప్రభుత్వ బడ్జెట్ లెక్కలను అనుసరించి 2023—24 ఆర్థిక సంవత్సరాంతానికి రాష్ట్ర అప్పులు రూ. 4.86 లక్షల కోట్లు. ఇది రాష్ట్ర స్థూల ప్రాంతీయోత్పత్తి (జిఎస్‌డిపి)లో 33.3 శాతం. వీటికితోడు 1.39 లక్షల కోట్ల రూపాయల ప్రభుత్వ గ్యారంటీలు, కేంద్రం వద్ద 26,296 కోట్ల రూపాయల రుణాలు కూడా ఉన్నాయి. 2024—25 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన ఓట్ ఆన్ బడ్జెట్ ప్రకారం, రాష్ట్ర ఆదాయం అంచనా రూ. 2,05,352.19 కోట్లు. ఖర్చులు రూ. 2,30,110.41 కోట్లు. ఈ లోటు ఎలా భర్తీ చేస్తారన్న ప్రశ్నకు సమాధానం ఏమిటో చూడాలి. ఆదాయ వనరులను చంద్రబాబు ఎలా పెంచుతారన్నది ప్రశ్న. టిడిపి ఇచ్చిన హామీలు నెరవేరాలంటే, ఏటా కనీసం రూ. 1.21 లక్షల కోట్లు అవసరమరి వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షుడు, ఎపి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి.

# ఉత్తర భారతంలో ఠారెత్తిస్తున్న వడగాలులు

తూర్పు, వాయువ్య ప్రాంతాల్లో ఐదు రోజులు ఉష్ణతాపం
భారత వాతావరణ శాఖ వెల్లడి..
జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

**న్యూఢిల్లీ:** ఇప్పటికే తీవ్రమైన ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ఉత్తర భారతంలో పరిస్థితి మరింత విషమించే సూచనలు ఉన్నాయి. వచ్చే ఐదు రోజులు ఉత్తర భారత దేశంలో, ప్రత్యేకించి తూర్పు, వాయువ్య ప్రాంతాల్లో తీవ్రమైన వడగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని భారత వాతావరణ శాఖ (ఐఎండి) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉత్తరప్రదేశ ఒడిశా, బీహార్ రాష్ట్రాల్లో, రికార్డు స్థాయిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, హీట్‌వేవ్స్ తీవ్రత జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిశాతోపాటు పశ్చిమబెంగాల్‌లోని గంగా మైదానానికి కూడా వడగాడ్పుల సమస్య తప్పదని ఐఎండి హెచ్చరించింది. ఎల్ నినో పరిస్థితులే అధిక ఉష్ణోగ్రతలకు, వడగాడ్పులకు కారణమని వాతావరణ నిపుణులు అంటున్నారు. పసిఫిక్ మహా సముద్రం క్రమంగా వేడెక్కడం కూడా వాతావరణ మార్పులకు కారణమవుతున్నదని చెప్తున్నారు. అత్యంత వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, పరిమితిలేని గ్రీన్‌హౌస్ ఉద్గారాల విడుదల వంటి సమస్యలు ఉన్నాయి. అత్యంత వేడి, అత్యధిక ఎండల కారణంగా మధ్య, దిగువతరగతి ప్రజలజీవితాలుఅధ్వాన్నంగా మారుతున్నాయి. ఆదాయం దారుణంగా పడిపోతున్నది. గత్యంతరం లేని పరిస్థితుల్లో, పనుల కోసం బయటకు వెళుతున్నందున, తరచు అనారోగ్యంపాలవుతున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎఇన్నకల్లో అత్యంత తక్కువ ఓటింగ్ శాత ం నమోదు కావడానికి పెరిగిన ఎండలే ప్రధాన కారణమన్నది వాస్తవం. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు భూగర్భ జలాలపైనా ప్రభావం చూపుతున్నాయి. దేశంలోని 150 మేజర్ రిజర్వాయర్లలో నీటిమట్టాలు 22శాతానికి పడిపోయాయి. ఫ్యాన్లు, ఏసిలు, ఎయిర్ కూలర్ల వాడకంతోపాటు, విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. దేశంలో విద్యుత్ డిమాండ్ 246 గిగా వాట్స్‌గా ఉంది. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజెస్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) వివరాల ప్రకారం కనీసం 25,000 మంది ఎండలకు సంబంధించిన సమస్యలతో ఆసుపత్రిపాలయ్యారు.56మందిమృతి చెందారు. మేలోనే 46 మందిమరణించారంటే,ఎండల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్, బీహార్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో చోటు చేసుకున్న మరణాలను ఇందులో చేర్చలేదు. ఆ వివరాలనుకూడా కలిపితే, మృతుల సంఖ్య పెరుగుతుంది. ఇలావుంటే, ప్రపంచ బ్యాంకు నివేదికను అనుసరించి 2030 నాటికి, దేశంలో 3.4 కోట్ల మంది కేవలం పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగానే ఉద్యోగాలు లేదా ఉపాధిని కోల్పోనున్నారు.పర్యావరణ పరిరక్షణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే, సమస్య నుంచి బయటపడడం అసాధ్యం.

# రూట్ మార్చిన గంజాయి స్మగ్లింగ్

రైళ్లల్లో గంజాయి పట్టివేతతో
వెలుగు చూసిన వైనం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పొరుగు రాష్ట్రాల నుంచి తెలంగాణకు రవాణా అవుతున్న గంజాయి స్మగ్లింగ్ రూట్ మారింది. లారీలు, బస్సులు, వ్యాన్‌లు, కార్లు, ఆటోలలో రవాణా అవుతున్న గంజాయి స్మగ్లింగ్‌కు ఎక్సైజ్ అధికారులు చెక్‌పెట్టడంతో స్మగ్లర్లు దారి మార్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు నాలుగు రోజుల క్రితం రైలులో తరలిస్తున్న రూ.10 లక్షల విలువచేసే గంజాయిని పట్టుకోవడంతో ఈ ఉదంతం వెలుగు చూసింది. ఇప్పటివరకు ఆయా వాహనాలలో గంజాయిని తరలించిన స్మగ్లర్లు రైలు మార్గాన్ని ఎన్నుకొన్నారని తేలడతో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.వాహనాల్లో గంజాయిని తరలింపుపై అధికారులనిఘా పెరుగడంతో అక్రమార్కులు గంజాయిని రైళ్లలో తరలించడం ప్రారంభించారు. ఈ విషయాని పసిగట్టిన ఎక్సైజ్ పోలీసులు రైళ్లలో తనిఖీలు చేపట్టారు. ఈ మధ్యకాలంలో రైళ్లలో తరలిస్తున్న గంజాయిని పలుమార్లు పట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. శుక్రవారం ఖమ్మం పరిధిలో కోణార్క్ ఎక్స్ప్రెస్లో రైళ్లల్లో తనిఖీలు నిర్వహి



స్తుండగా 23 కిలోల డ్రైయి గంజాయి పట్టుబడింది. ఒరిస్సా, భువనేశ్వర్ ప్రాంతం నుంచి ఎక్కువగా అక్రమంగా గంజాయి రవాణ అవుతుంది. భువనేశ్వర్ నుంచి ముంబాయి వయా హైదరాబాద్ వెలుతున్న కోణార్క్ ఎక్స్ప్రెస్లో తనిఖీలు నిర్వహిస్తు ఉండగా రెండు సంచుకల్లో తరలిస్తున్న గంజాయిని ఖమ్మం 2 స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుంకరి రమేష్తోపాటు హరీష్, వెంకట్, హన్మంతరావు, సుధీర్, విజయ్, బేబీలు కలిసి రైల్లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలోగంజాయి పట్టుబడింది. రైల్లో అక్రమంగా తరలివెలు తున్న గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్, గణేష్, ఏఈఎస్ తిరుపతి అభినందించారు. ఇదే రైల్లో ఇప్పటికే పలుమార్లు గంజాయి పట్టు బడింది. ఇటీవలే ఇదే రైల్లో ఎస్టీ ఎఫ్ సి పోలీసులు మరో 10 కిలోల గంజాయిని పట్టుకున్నారు.ఇక నుంచి రైళ్లపై కూడా ప్రత్యేక నిఘా పెట్టాలని, రైల్వే స్టేషన్‌లలో వచ్చిపోయే ప్రయాణికుల అనుమానిత బ్యాగ్‌లు కనిపిస్తే క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులు సిబ్బందికి ఆదేశించారు.ముఖ్యంగా ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు వచ్చే రైళ్లేపై మరింత నిఘా పెంచాలన్నారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో కాకుండా వీరు నగర శివార్లలోనే సిగ్నల్ లభించక రైలు ఆగినప్పుడు దిగిపోతున్నారని, ఇలాంటి వారిని తనిఖీ చేయాలని అధికారులు సూచించారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణపై శ్రద్ధ

ఎన్‌పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

**ప్రజానక్షం/హైదరాబాద్ :** విద్యుత్ ప్రమాదాలు నివారించడానికి క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరు విధిగా భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని టిజి ఎన్‌పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు. ఆదిలాబాద్ గ్రామీణ జిల్లా రాములుగూడెంలో ఓ ఎలక్ట్రిషియన్ కరెంటు స్థంభంపై పని చేస్తుండగా విద్యుదాఘాతంతో దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. తరచుగా విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతోందని అన్నారు. సోమవారం ఈ మేరకు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్‌కు చెందిన 16 సర్కిళ్ల పరిధిలోని డివిజినల్ ఇంజనీర్లు(టెక్నికల్), అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్లు (టెక్నికల్)తో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు భద్రత నియమాలను విధిగా పాటించాలన్నారు. విద్యుత్ ప్రమాదాలకు ప్రధాన కారణం.. విద్యుత్ లైన్ల భద్రత పట్ల నిర్లక్ష్యం , అవగాహన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల, నాసిరకంవిద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు,మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి.




వీటిని నివారించుటకు అన్ని రకాల సంస్థాగత మార్పుల తో పాటుగా సర్కిళ్ల వారీగా డివిజినల్ ఇంజనీర్ (టెక్నికల్ ) నోడల్ సేఫ్టీ అధికారులుగా నియమించామని సంస్థ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలకు, రైతులకు , టిజి ఎన్‌పిడిసిఎల్ సంస్థ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. భద్రత ప్రమాణాల పట్ల అవగాహన కల్పించిఅమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలకు కారణమైయ్యే పరిస్థితులను ముందస్తుగా గుర్తించి రక్షణ చర్యలు చేపట్టి వాటి ద్వారా కలిగే ప్రాణ , ఆస్తి నష్టాన్ని నివారించాలని సూచించారు. ఉద్యోగస్తులు భద్రతా పట్ల అత్యంత జాగ్రత్త గా వ్యవహరించాలన్నారు. ఆలాగే డివిజనల్ ఇంజనీర్, టెక్నికల్ ,సర్కిల్ ఆఫీస్‌నోడల్ సేఫ్టీఆఫీసర్, ఓ అండ్ ఎం సిబ్బంది భద్రతా నిబంధనలకు లోబడి పనిచేస్తున్నారో లేదో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను ప్రజలకు, రైతులకు అవగాహన పెంపొందించడానికి మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు బహిరంగ ప్రదేశాలు, సినిమా థియేటర్లు, క్రాస్ రోడ్ జంక్షన్లు, పాఠశాలలు కళాశాలలు మొదలైన ప్రదేశాల్లో విద్యుత్ భద్రత ఆవగాహన సదస్సులు , నివారణ సూచనలు , జాగ్రత్తలు తెలియచేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు . టిజి ఎన్‌పిడిసిఎల్ పరిధిలో తాజాగా భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యములు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు అనగా హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్ సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, ఓల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ , వారికి నియమిత కాల వ్యవధిలోసమీక్షలు ర్వహిస్తున్నామని తెలిపారు. ప్రమాదాలను నివారణకు ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు సమిష్టి కృషి అవసరమని,తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంముఖ్యమని, నిరంతర శిక్షణ భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన సంస్థలోని భద్రతా ప్రమాణాలుపెంచగలిగే సంస్కృతిని తేవాలని ఆకాంక్షించారు. టిజి ఎన్‌పిడిసిఎల్ ను జీరో విద్యుత్ ప్రమాదాల సంస్థగా తీర్చిద్దెందుకుచర్యలు చేపట్టాలని కోరారు.

## రేవంత్‌పై ఫిర్యాదు విచారణ పూర్తి చేయండి : హైకోర్టు ఆదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు విజయం సాధిస్తే అధికారంలోకి రాగానే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని కొత్తగూడెంలో సీఎం ఎ.రేవంత్‌రెడ్డి నిరాధార విమర్శలు చేశారని పేర్కొంటూ బిజెపి చేసిన ప్రైవేట్ ఫిర్యాదును చట్ట ప్రకారం విచారణ చేయాలని మేజిస్ట్రేట్ కోర్టును హైకోర్టు ఆదేశించింది. కింది కోర్టు తమ ఫిర్యాదును విచారణ చేపట్టకుండా జులైకి వాయిదా వేయడాన్ని బిజెపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ లక్ష్మణ్ సోమవారం విచారించారు. ప్రైవేట్ ఫిర్యాదు వస్తే చట్ట ప్రకారం విచారణ చేసి తగిన ఉత్తర్వులు ఇవ్వాలన్న చట్ట నిబంధనలకు విరుద్ధంగా విచారణను వాయిదా వేయడం సరికాదన్నారు. కింది కోర్టుకు ఆదేశాలు జారీ చేసిన న్యాయమూర్తి పిటిషన్‌పై విచారణను ముగించారు.

## అనర్హత పిటిషన్‌ల విచారణ దశ చెప్పండి

**ప్రజాపక్షం/ హైదరాబాద్:** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పిరాయించిన శాసనసభ్యులు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావులపై చర్యలు తీసుకోవాలనే పిటిషన్లపై విచారణ ఏదశలో ఉందో చెప్పాలని స్పీకర్ ఆఫీసును హైకోర్టు కోరింది. రాష్ట్రానికి, అసెంబ్లీ సెక్రటరీ, స్పీకర్ ఆఫీస్, కేంద్ర ఎన్నికల సంఘాలకు నోటీసులు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. బిఆర్ఎస్ పార్టీపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు వీలుగా స్పీకర్ ఆఫీసుకు ఆదేశాలివ్వాలని కోరుతూ బీఆర్ఎస్ శాసనసభ్యులు కౌశిక్‌రెడ్డి, వివేకానంద దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు విచారించింది. కౌంటర్ వేస్తామని ఏజీ చెప్పారు. పిటిషన్లను విచారణకు స్వీకరిస్తున్నట్లు హైకోర్టు చెప్పింది. విచారణను జులై 27వ తేదీకి వాయిదా వేసింది.

## వానకాలంలో జాగ్రత్త

ట్రాఫిక్ ఎసిపి శంకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వానకాలంలో ప్రయాణంలో ప్రమాదాలు పొంచిఉటాయని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమదానికి కారణమవుతాయని దీన్ని నివారించడానికి ట్రాఫిక్ నియమాలను పాటించాలని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టూట్ ఎసిపి జి.శంకర్‌రాజు పేర్కొన్నారు. సోమవారం ఆబిడ్స్‌లోని స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఆయన అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వాహనాలు చాలా జాగ్రత్తగా నడపాలని, సాధారణ రోజులతో పోలిస్తే. వానలు కురిసే వేళ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వానకాలంలో ప్రయాణాల విషయంలో కొన్నిజాగ్రత్తలు తీసుకుంటే ప్రయాణాన్ని సాఫీగా సాగించవచ్చన్నారు. అతివేగం ఎప్పుడూ మంచిది కాదు.. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో వాహనాలను వేగంగా నడపకూడదన్నారు. అలాగే కార్ల వైపర్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేసుకోవాలన్నారు. అందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి.సుమారు 150 మంది ఫైనాన్షియల్ కార్పొరేషన్ సిబ్బందితో పాటు ఆబిడ్స్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం /మహబూబ్ నగర్ ప్రతినిధి :** సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదులకు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణిలో ఆయన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్.మోహన్ రావు, డి.ఆర్.ఓ.కె.వి.వి.రవి కుమార్, జడ్.పి.సి.ఈ.ఓ రాఘవేంద్ర రావు, డి.ఆర్.డి.ఒ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతిపై ఆందోళన వద్దు



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** గృహజ్యోతి అమలుపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎస్ఈ పివి రమేశ్ తో విద్యుత్ కార్యాలయంలో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎస్ఇ రమేశ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 98 వేల వినియోగదారులు ఈ పథకాన్ని పొందుచున్నారని తెలి పారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్ఇ పివి రమేశ్, డిఇ చంద్రమౌళి, ఎఇ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్‌నగర్ ప్రతినిధి:** అమ్మ ఆదర్శ పాఠశాలలుగా గుర్తించిన పాఠశాలలో జరుగుతున్న మౌళిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని షా బజార్ ఉన్నత పాఠశాల, రాజేంద్రనగర్ ప్రాథమిక పాఠశాల, గాంధీరోడ్ ఉన్నత పాఠశాల, కొనపాలమూరు ఉన్నత పాఠశాల మరియు ప్రైమరి పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ ముస్తాక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంఇ బెంజిమన్, బస్వరాజు, ఎఇ హరికృష్ణ, ఎఇఇ వైష్ణవి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశమందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు దరఖాస్తులు స్వీకరించారు. ఫిర్యాదులు మొత్తం 14 వచ్చాయన్నారు.

## తైక్వాండోకలర్ బెల్టు టెస్టు విజయవంతం

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** జిల్లాకేంద్రంలో జిల్లా క్రీడామైదానంలో తైక్వాండో విద్యార్థులకు కలర్‌బెల్టుటెస్టు నిర్వహించారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, తాడూరు మండలంనుంచి 40మంది విద్యార్థులు పాల్గొన్నారు. కలర్‌బెల్టుటెస్టులో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జిల్లాతైక్వాండోప్రెసిడెంట్ శ్రీను చేతుల మీదుగా సర్టిఫికెట్స్, బెల్టులు అందజేశారు. జిల్లాతైక్వాండో జనరల్ సెక్రటరీ మాస్టర్ రవికుమార్, జిల్లా తైక్వాండోట్రెజరర్‌మాస్టర్‌స్వాతి, మాస్టర్ రామకృష్ణ, మాస్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం / కొడంగల్ :** కొడంగల్ నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటైన దుద్యాల మండలంలో సోమవారం కడ ఇన్‌చార్జి వెంకటరెడ్డి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు రేవంత్ సైన్యం రాష్ట్ర నాయకుడు వెంకట తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కొడంగల్‌ను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకున్నారే తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రస్తుతం మన నాయకుడు మన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్‌ను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా పార్టీ నాయకులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/చర్లపల్లి:** వ్యాపార సముదాయల(మాల్స్)దుకాణాల ఎదుట కొనుగోలుదారులు రోడ్లపై వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేయడం మూలంగా అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్ చక్రబంధంలో ఇరుక్కుంటున్నాయని ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం కుషాయిగూడ పోచమ్మ గుడి నుండి డీ మార్ట్,శివసాయినగర్ రహదారిలో స్థానికులు ట్రాఫిక్ పోలీసులతో ఎంఎల్‌ఏ క్షేత్రస్థాయిలో కాలినడకన పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించడం జరిగింది.సెలవు దినాల్లో పోచమ్మ గుడి రోడ్డు కిరువైపుల అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారని, బాటసారులు పాదచారులు ఇబ్బందుల పడకుండా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రణ చేపట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ట్రాఫిక్ పోలీస్,ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్ మల్లేష్,నేమూరి మహేష్‌గౌడ్,ఎంపల్లి పద్మారెడ్డి,కాకరాలగౌడ్,నరసింహారెడ్డి,జంపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విత్తన వివరాలను షాప్ ముందు బోర్డుపై ప్రదర్శించాలి

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో ప్రతి 2,63,500 ఎకరాలలో సాగు అవుతుందని అంచనా వేయడమైనది. 2,63,500 ఎకరాల పత్తి సగుబడి కి 5,45000 పత్తి విత్తనాల ప్యాకెట్లు అవసరమగును ,4,23,316 ప్యాకెట్లు జిల్లాలో నిల్వ ఉండగా 143,764 ప్యాకెట్లు విక్రయం జరిగింది. పత్తి విత్తనాలకు ఎటువంటి కొరత లేదని ,విత్తన డీలర్లు వద్ద ప్రస్తుతం సరిపడా స్టాక్ వుందని ,రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు. డీలర్లు తమ లైసన్సు వివరాలను ,విత్తన వివరాలను షాప్ ముందు బోర్డుపై ప్రదర్శించాలని ,విత్తనాల నిల్వలు ఏఏ కంపెనీ విత్తనాల అందుబాటులో ఉన్నాయో వాటి ధరల పట్టికను ప్రతి రోజు ప్రదర్శించాలని అన్నారు. బిజి.2 రకం ఏ కంపీనీదైనను తగిన సమయంలో సరియైన యాజమన్య పద్ధతిలో వితుత్తకోవడటం ,కలుపు నివారించుకోవటం ,చీడపిడలు అశించకుండా తగిన మందులను పిచికరి చేయటం వంటివి పాటిస్తేనే అధికదిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు అపోహదిగిబడి వస్తుందని తెలిపారు. రైతులు అపోహ చెందకుండా బిజి 2 రకం ఏ కంపని దైనను సాగు చేసుకోవల్సిందిగా కోరారు.

## కుక్కల దాడిలో జింకకు గాయాలు

అటవి శాఖ అధికారులకు అప్పగించిన తాండవాసులు



**ప్రజాపక్షం / కొడంగల్ :** కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను తాండ వాసులు గుర్తించి కొడంగల్ అటవి శాఖ అధికారులకు అప్పగించిన ఘటన బోంరాస్‌పేట మండలంలో చోటుచేసుకుంది. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్ తెలిపిన వివరాల మేరకు బోంరాస్‌పేట మండల పరిధిలోని పాలభావి తాండలో సోమవారం ఉ దయం అటవి ప్రాంతంలో నుంచి తాండలోకి వచ్చిన జింకను కుక్కలు వెం టాడి తీవ్రంగా గాయపర్చడంతో గమనించిన తాండ వాసులు కుక్కలను తరమికోట్టి జింకను పట్టుకుని బంధించి కొడంగల్ పశువైద్యశాలకు తీసుకువచ్చి చికిత్స చేయించి అటవిశాఖ బిట్ ఆఫీసర్ ప్రశాంతి, రవి రాఘవరెడ్డికి అప్పగించినట్లు పేర్కోన్నారు. అటవి శాఖ సెక్షన్ అధికారి రమేష్ అ దేశాల మేరకు అధికారులు జింక ఆరోగ్య పరిస్థితిని పరిక్షించేందుకు కా ర్యాలయంలోనే ఉంచినట్లు ఆరోగ్యం కుదుట పడిన తరువాత జూ పా ర్కుకు పంపించడం జరుగుతందని తెలిపారు. వన్యప్రాణులను రక్షించి అ టవిశాఖ అధికారులకుఅప్పగించడంపై తాండవాసులనుఅభినందించారు.

## గిరిజన వెల్ఫేర్ స్థలంలో నిర్మాణాలు చేపడితే సహించేది లేదు

ఎమ్మార్వో సయ్యద్ అబ్దుల్ మతిన్





**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే సహించేది లేదని మండల తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ అన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని దొమ్మర పోచంపల్లి సర్వేనెంబర్ 120/11 పూర్తిగా 2004 మూడు ఎకరాలుపైగా భూమి ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి కేటాయించడం జరిగిందని, కానీ కొందరు ఆ స్థలాన్ని కబ్జాలకు గురీ చే స్తుండడం తమ దృష్టికి రావడం జరిగిందని కొన్ని నిర్మాణాలను కూడా కూల్చివేసిన మళ్లీ తిరిగి కాలం చెల్లిన కోర్టు ఆర్డర్లతో నిర్మాణాలు కొనసాగిస్తుండడం చేత ఆ స్థలాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకొని ఫన్సింగ్ ఏర్పాటు చేసి త్వరలోనే సంక్షేమ శాఖకు కేటాయించడం జరుగుతుందని ఎవరైనా కబ్జాలకు ప్రయత్నం చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## బొమ్మరాశిపేటలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** శామీర్‌పేట మండలం బొమ్మరాశిపేటలో త్రైత సిద్ధాంతం ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక పులివెందుల కమిటి స భ్యుల ఆద్వర్యంలో త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచారం సోమవారం నిర్వహించారు. త్రిమత ఎకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్ట్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆ చార్య ప్రభోధానంద యోగీశ్వర్యుల రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్దాంత గ్రంధాలను ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ జీవాత్మ, ఆత్మ, ప రమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకునుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని అ న్నారు. అదే త్రైత సిద్దాంతం ముఖ్య ఉ ద్దేశ్యమని చెప్పారు. అనంతరం భగవద్గీత ప్రచారంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. భగవద్గీత ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. త్రైత సిద్దాంతం ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హైద్రాబాద్ కమిటి అధ్యక్షుడు గిరి, శ్రీనివాస్‌చారి, జనార్ధన్ రావు, అమరేందర్, ప్ర తాప్, విజయ, చిత్రభాను, లక్ష్మి, మంజుల, జ్యోత్స్న, నవ్యశ్రీ, మధు, వెంకట్‌రెడ్డి, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో ఎస్‌ఎఫ్‌ఐ ఫిర్యాదు

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుస్తున్న ప్రయివేటు విద్యా సంస్థలతో పాటు వారికి సహకరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సమితి ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకుండా ప్రభుత్వం ప్రకటించిన సెలవు రోజుల్లో విద్యా సంస్థలు తెరచి అడ్మిషన్లు బహిరంగంగానే తీసుకొని లక్షల రూపాయలు ఫీజులు, డిపాజిట్ల రూపంలో వసూలు చేసారన్నారు. ప్రాథమిక తరగతులకు మాత్రమే ఉన్న అనుమతులు ఉన్నప్పటికి ఉన్నత తరగతులు సైతం నిర్వహిస్తున్నారని, వ్యాపార సముదాయ బహుళ అంతస్తు భవనాల్లో పాఠశాలలు ఏర్పాటు చేసి క్రీడాస్థలాలు, మంచి నీరు, మూత్రశాలలు వంటి కనీస మౌళిక వసతులు సైతం లేకుండానే తరగతులు తీసుకొంటున్నారన్నారు. పలు కార్పొరేట్ విద్యా సంస్థలు ఒక చోట ఉన్న తీసుకొన్న అనుమతులతో ఇతర ప్రాంతాలలతో బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తూ తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఈ విషయం తెలియకుండా మోసం చేస్తున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్, ఉపాధ్యక్షుడు ఆరుణ్, సాయి పాల్గొన్నారు.

# వెంటనే పనులు పూర్తి

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న వివిధ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌తో కలిసి ప్రజల నుండి 96 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల్లో జరుగుతున్న పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులను అధికాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ నెల 12నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాం కల్పించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. పాఠశాలలు ప్రారంభమైన వెంటనే పాఠ్య నోటు పుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్‌లు అందించాలని అధికారులకు సూచించారు. పాఠశాల మరమ్మత్తుల నిమిత్తం జిల్లాలో 50కోట్ల మంజురు చేశామని తెలిపారు. బడిబాటలో కార్యక్రమంలో మహిళ సంఘాలు భాగస్వాములు అయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలతో పాటు ,మంచినీరు ,పారిశుద్యం పై సమీక్ష లు నిర్వహించి పరిష్కరించే విధంగా చర్యలు తీ సుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ యాప్‌లో తమ హాజరును తప్పని సారిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాహాజరు నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదు, వి కారాబాద్ జిల్లాలో ఎరువులు ,విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్దేశించిన ధరకు మాత్రమే విక్రయించాలని సంబందిత అధికరులకు సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన క ల్పించాలని అన్నారు. జిల్లాలో మిల్లర్లకు నిర్దేశించి న ల క్ష్యాలకు అనుణంగా సిఎంఆర్ విధంగా చర్య లు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిల్లర్ల సామర్థ్యాన్ని బట్టి సీఎంఆర్ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సంబందిత అధికారులకు కోరారు. ప్రజావాణికి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిసోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమనికి జిల్లా అధికారులందరు తప్పనిసారిగా హాజరు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు, ప్రజావాణికి గైర్హాజర్ అయిన అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జాతీయస్థాయిలో నీట్ పరీక్షలో మైనా ర్టీ గురుకుల పాఠశాల, కాళాశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అభినందించారు. జిల్లా అధికారులు పాల్గోన్నారు.

## వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తం

జిల్లా కలెక్టర్ గౌతం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** రానున్న వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకొనేందుకు ప్రణాళికాయుక్తంగా సిద్దంగా ఉండాలంటూ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఆగస్త్యతో కల్సి మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున ఎమర్జెన్సీ బృందాలు, డిజాస్టర్ టీంలను సిద్దంగా ఉంచాలని, వారికి అవసరమైన కనీస పరికరాలు, పని ముట్లు అందుబాటులో ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. డ్రైనేజి మూతలను తెరచి పెట్టటం, బయట పెట్టకుండా చూడాలని, మరమ్మత్తు పనులు అవసరమైతే యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా మ్యాన్ హోల్స్, నాలాలు, ఓపెన్ చేసి ఉన్న చోట ఆ రహదార్ల మీదుగా ప్రయాణించే వారికి స్పష్టంగా కనపడేలా బ్యానర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసే జిహెచ్‌ఎంసికి అనుసంధానంగా కనెక్షన్ ఇవ్వాలన్నారు. చెరువులు ఉన్న చోట ఎఫ్‌టిఎల్ బౌండరీ ఏర్పాటు చేసి, పిల్లర్లు కట్టి పెయింట్ వేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. వర్షాల కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, అందువల్ల వర్షం వచ్చిన వెంటనే నీరు నిలిచి ఉండేలా కాకుండా మ్యాన్‌హోల్‌లో వెళ్లే విధంగా పేరుకొని పోయిన చెత్తను వెంటవెంటనే తొలగించాలన్నారు.


## అవకతవకలపై విచారణ జరిపించాలి

ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి




**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** వైద్య కో ర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షల్లో చోటు చేసుకొన్న అవకతవకలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్ చేసింది, సోమవారం ఈసిఐఎల్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు శేఖర్, రమ్య, భవిత, మధురిమ, కీర్తన, భరత్, నగేష్, విద్య తదితరులు ప్లేకార్డులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల నాలుగు న విడుదలైన నీట్ 2024 ప్రవేశ పరీక్షా ఫలితాల్లో ఏకంగా 67 మంది విద్యార్థులు వంద శాతం మార్కులు పొందటం అనేక అనుమానాలకు తావిస్తోందని, దీనిపై ఏర్పడ్డ వివాదం నెలకొందన్నారు. హర్యానాలోని పరీక్షా కేంద్రంలో ఒకే గ దిలో పరీక్ష రాసిన ఎనిమిది మంది విద్యార్థులకు వంద శాతం మార్కులు ఎలా వచ్చాయని, పరీక్షా పత్రాలు లీకు అయ్యాయా లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అన్న అనుమానాలు ఏర్పాడ్డాయన్నారు. వివాదం ఏర్పడ్డ అనంతరం కొంత మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలిపామని నీట్ పరీక్షా నిర్వాహకులు పేర్కొనటం, అసలు ఏ ప్రాతిపదికన ఎంతమంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలిపారన్న విషయాలపై స్పష్టత లేదన్నారు. నీట్ పరీక్షలు జరిగిన పలు సెంటర్లలో విద్యార్థులు సమయం కోల్పోవటం వల్ల వారు నష్టపోకూడదన్న కారణంగానే గ్రేస్ మార్కులు ఇచ్చామని పరీక్షా నిర్వాహకులైన నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ(ఎన్టీఏ)వివరణ అర్థరహితంగా ఉందన్నారు. కేవలం న్యాయస్థానాలను ఆశ్రయించిన వారికే గ్రేస్ మార్కులు కలిపారేతప్ప నిజంగా నష్టపోయిన వారికి న్యాయంజరుగలేదన్నారు. ఎన్టీఏ డైరెక్ట ర్ జనరల్ సుభోధ్ కమార్‌ను పరీక్షా నిర్వాహక బాధ్యుడిగా సస్పెండ్ చేసి విచారణజరపాలనిఆయనడిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజావాణి కేంద్రం ప్రారంభం







**ప్రజాపక్షం/దమ్మాయిగూడ:** ప్రజావాణి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాజమల్లయ్య అన్నారు. దమ్మాయి గూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కేంద్రాన్ని కమిషనర్ ప్రారంభించారు. దమ్మాయిగూడ ప్రజలు పలు కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజావాణిలో అందించాలని ఆయన తెలిపారు. సోమవారం ఏడు దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. డిఈఈ చిరంజీవులు,మేనేజర్ వెంకటేశం,శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు పాల్గొన్నారు.
**నాగారం:** మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజావాణి కేంద్రాన్ని కమిషనర్ రాజేందర్‌కుమార్ ప్రారంభించారు. సోమవారం ఆరు వినతి పత్రాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు ప్రజావాణి కేంద్రంలో దరఖాస్తులను తీసుకోబడతాయని కమిషనర్ తెలిపారు.మేనేజర్,డిఈఈ,శానిటరీఇన్స్‌పెక్టర్‌పాల్గొన్నారు.
**దుండిగల్:** దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు, రెవెన్యూ అధికారులు కలిసి ప్రజల ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం గం 10:00 లకు ప్రారంభించి మధ్యాహ్నం 1.00 గంటవరకు సం యుక్తంగా నిర్వహించారు. ప్రతి సోమవారం ఇదే కార్యాలయ ఆవరణలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ పరిధిలోని పౌ రులు వారి సమస్యలపై ఈ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించి పరిష్కరించుకోనగలరని అంతేకాకుండా ప్రతిరోజు ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించి పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నర్సింలు, జూనియర్ అసిస్టెంట్ గాయత్రి, సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తలసాని సోదరుడు మృతి





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మాజీమంత్రి, సనత్ నగర్ ఎంఎల్‌ఎ తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్(61) సోమవారం తెల్లవారు జామున మరణించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించారు. శంకర్ యాదవ్ ప్రస్తుతం సికింద్రాబాద్ మోండా మార్కెట్ అధ్యక్షులుగా వ్యవహారిస్తున్నారు. బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా పని చేశారు. హమాలీల అసోసియేషన్ అధ్యక్షుడిగా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. శంకర్ యాదవ్ మరణం వార్త తెలుసుకున్న వెంటనే మోండా మార్కెట్, బోయిన్ పల్లి మార్కెట్‌లకు చెందిన పలువురు వ్యాపారులు, కార్మికులు పెద్ద ఎత్తున వెస్ట్ మారేడ్ పల్లిలోని రాధికా కాలనీలో గల శంకర్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు. శంకర్ యాదవ్ పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. తన సోదరుడి పార్థివ దేహం చూసి తలసాని శ్రీనివాస్ యాదవ్ కన్నీటి పర్యంతమయ్యారు.

**పలువురు ప్రముఖుల పరామర్శ..**

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పలువురు ప్రముఖులు పరామర్శించారు. వెస్ట్‌మారేడ్ పల్లిలోని నివాసం వద్ద శంకర్ యాదవ్ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం ప్రకటించారు. ప్రగాఢ సానుబూతిని తెలిపారు. మాజీమంత్రులు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, మహమూద్ అలీ, మాజీ డిప్యుటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఎంఎల్‌సి ఎగ్గె మల్లేశం, ఎంఎల్‌ఎలు దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, మాజీ ఎం.పిలు అంజన్ కుమార్ యాదవ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్‌లు ఎర్రోళ్ల శ్రీనివాస్, అనిల్ కూర్మాచలం, రజనీ సాయిచంద్, మేడే రాజీవ్ సాగర్, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎంఎల్‌ఎ శ్రీ గణేష్, బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నివేదిత, బిజెపి నాయకులు చీకోటి ప్రవీణ్, బిఆర్‌ఎస్ నాయకులు ముఠా జయసింహ, రాంబాబు యాదవ్, గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ప్రసన్న, యాదవ సంఘం నాయకులు రాజారామ్ యాదవ్, గోవర్ధన్ యాదవ్, బిసి సంఘం నాయకులు కొండూరు సత్యనారాయణ, కార్పొరేటర్‌లు హేమలత, టి. మహేశ్వరి, హేమ, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జిహెచ్‌ఎంసి అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** రానున్న వర్షాకాలం దృష్ట్యా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు తీసుకొనేందుకు సిద్ధంగా ఉండాలని మ ల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్‌ఎంసి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డిప్యూటి కమిషనర్ రాజు, ఈఈ, టౌన్ ప్లానింగ్, తదితర వివిధ శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మౌలాలి డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలోని రోడ్డు అసంపూర్తిగా వదిలేసిన పనులను వెంటనే పూర్తి చేయాలని, వినాయకనగర్‌లోని దీన్‌దయాళ్‌నగర్ సంతోష్‌మాతా దేవాలయం సమీపంలోని బాక్స్ డ్రైనేజి సమస్యను పరిష్కరించాలన్నారు. లోకాయుక్త నుండి అవసరమైన అనుమతులను పొందటం ద్వారా కాలనీల్లో నిలిచి పోయిన డ్రైనేజి వ్యవస్థను అభివృద్ధి చేయాలని, బలరాంనగర్ సీతారామ కాలనీలో డిసిల్టింగ్ పనులు చేపట్టాలన్నారు. రైల్వే లైన్ల సమీపంలోని ప్రాంతాల్లో భూగర్భ పైప్ లైన్ల పనులు పూర్తి చేసేందుకు రైల్వే అధికారులతో సమన్వయం చేసుకొంటూ పూర్తి చేయాలన్నారు. చెరువులల్లో దోమల ఫాగింగ్ చేయాలన్నారు. బిటీ, సిసి రోడ్ ప్యాచ్ వర్కులు, బాక్స్ డ్రైనేజి, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజి, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ, కూడళ్ల సుందరీకరణ పనుల ని మిత్తం టెండర్లు మధ్యలో ఆగి పోయిన పనులను పునరుద్ధరించాలన్నారు. జిహెచ్‌ఎంసి సర్కిల్ ఈఈ లక్ష్మ ణ్, టౌన్ ప్లానింగ్ ఎసిపి శ్రీనివాస్ యాదవ్, డిఈ లౌక్య, ఏఈలు శ్రీకాంత్, నవీన్, సత్యలక్ష్మి , సృజన శ్రీ, దివ్య జ్యోతి, మ ధురిమలతో పాటు జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్‌ఎస్ నేతలు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, మేకల రాము యాదవ్, కరంచంద్, హన్మంతరావు, ప్రభాకర్‌గౌడ్, శివకుమార్, శ్యామ్, ఇబ్రహీం, ఉస్మాన్, మహేష్, సూర్య ప్రకాష్, మారుతిప్రసాద్, నరసింగరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

మేడ్చల్ జిల్లా ఎడిఎ వెంకట్రామ్‌రెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** రైతులకు నఖిలీ విత్తనాలు, గడువు దాటిన విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా టాస్క్‌ఫోర్స్ టీమ్ అధికారి , మేడ్చల్ ఎడిఎ వెంకట్రామ్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించి వెంటనే బిల్లులు ఇవ్వాలని దుఖానదారులకు సూచించారు. రైతులు పంటకాలం పూర్తయ్యేవరకు బిల్లులు, విత్తనాల సంచిని భద్రపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ యాదగిరి, సీడ్ సర్టిఫికేషన్ అధికారి మహేష్, మండల వ్యవసాయాధికారి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం దుకాణాలను అరికట్టాలి

ఎంఐఎం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్‌బి గుల్షన్

**ప్రజాపక్షం / కొడంగల్ :** కొడంగల్ నియోజకవర్గంలో అక్రమ మద్యం దుకాణాల వల్ల పచ్చని సంసారాలు నడిరోడ్డుపై పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్న దాఖాలాలు ఎన్నో ఉన్నాయని అలాంటి మద్యం దుకాణాలను అరికట్టాలని డిమాండ్ చేస్తు సోమవారం నియోజకరవర్గ ఎంఐఎం పార్టీ ఇన్‌చార్జి ఎస్‌బి గుల్షన్ ఎక్సైజ్ సిఐ వెంకటేషం కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ లో అక్రమ మద్యం దుకాణాలు(బెల్ట్‌షాపులు) విచ్చలవిడిగా సాగుతు రాత్రి అ నక పగలు అనక మద్యం అమ్మకాలు జరుగుతుండటంతో గ్రామాలలో ప చ్చని సంసారాలు, యువత రోడ్డున పడుతున్నారని వాపోయారు. కొంత మంది మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడుపుతు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు. దాబాలు, హోటళ్లు, టీ స్టాల్‌లో కూడా ఎ క్కడ బడితే అక్కడ మద్యం అమ్మకాలు సాగుతున్నాయని దీంతో ఎక్కడ బ డితే అక్కడ మద్యం సేవించి నానా హంగామాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇన్ని దారుణాలు జరుగుతున్న మద్యం అరికట్టావల్సిన అధికారులే చూడి చూడనట్లు వ్యవహరించడం తగదని వెంటనే అక్రమ మద్యం దుకాణాలను అరికట్టాలని కోరారు. వీరితో పాటు ఆ పార్టీ కార్యకర్తలు షేక్ రో మాన్, ఎండీ సర్తజ్, హూసేన్, ఎండి షన్వాజ్, హూసేన్, సయ్యద్ బాబా, ఎండి ఇబ్రహీం, సయ్యద్ అర్షద్ ఆలీ ఖాద్రీలతో పాటు తదితరులున్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** ఈ నెల 13న జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల నోటిఫికేషన్‌ను సోమవారం జిల్లా మత్స్య శాఖ విడుదల చేసారు. 13న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణలు జరుగుతాయని, జిల్లా చేప పిల్ల ఉత్పత్తి కేంద్రంలో తదుపరి 18న పోలింగ్ జరుగుతుందని, అదే రోజు కౌంటింగ్ చేసి ఫలితాలను విడుదల చేస్తారు.

క్రీడ

## భారత్‌కు హోమ్ గ్రౌండ్‌గా లాహోర్

వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చి మధ్య జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమివ్వనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మెగా టోర్నీలో టీమ్ ఇండియా పాల్గొనడంపై కొంతకాలంగా అనిశ్చితి నెలకొంది. ఇంకా చెప్పాలంటే అసలు ఆ టోర్నీ పాకిస్థాన్‌లోనే జరుగుతుందో లేదో తెలియదు కానీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) మాత్రం ఆ టోర్నీ కోసం అన్నీ ఏర్పాట్లు చేసుకునే దిశగా ముందుకువెళ్తోంది. అయితే తాజాగా ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. వాస్తవానికి ఈ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్ మూడు వేదికలను ఖరారు చేసింది. లాహోర్, కరాచి, రావల్పిండిలో టోర్నీ మ్యాచ్‌లు నిర్వహించేలా ప్రణాళికలు రచించింది. ఈ విషయాన్ని మరోసారి బిసిబిలోని ఓ అధికారి తెలిపారు. ముఖ్యంగా టీమ్‌ఇండియా ఆడే అన్ని మ్యాచ్‌ల కోసం లాహోర్‌ను వేదికగా ఫిక్స్ చేసిందట. దీనికి సంబంధించి డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఇప్పటికే బిసిబి ఐసిసికి పంపినట్లు సదరు అధికారి పేర్కొన్నారు. 'అవును,



టీమ్‌ఇండియాకు హోమ్ బేస్‌గా లాహోర్‌ను వేదికగా పరిశీలించారు. ఈ వేదిక వల్ల భారత జట్టుకు ప్రయాణ సమయం తగ్గుతుంది. అలానే వారి కోసం అత్యుత్తమ భద్రతా ఏర్పాట్లను చేయబోతున్నారు. ఐసీసీకి డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను కూడా పంపించారు' అని వెల్లడించారు. కాగా, ఆటగాళ్ల భద్రత, ఇతర కారణాల వల్ల టీమ్‌ఇండియా చాలాకాలంగా పాక్ పర్యటనకు వెళ్లడం ఆపేసింది. చివరిసారిగా 2008 ఆసియా కప్ కోసం అక్కడ పర్యటించింది. గతేడాది ఆసియా కప్ మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్ వెళ్లడానికి బిసిసిఐ నిరాకరించడంతో హైబ్రిడ్ విధానంలోనే నిర్వహించారు. పాకిస్థాన్‌లో 4 మ్యాచ్‌లు, మిగతా 9 మ్యాచ్‌లు శ్రీలంకలో ఆడేలా షెడ్యూల్ రూపొందించారు. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం పాకిస్థాన్‌లో టీమ్‌ఇండియా ప ర్యటిస్తుందా, లేదా అనే దానిపై ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ప్ర తిపాదించిన షెడ్యూల్ ప్రకారం ఈ ఛాంపియన్స్ టోర్నీ మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 19న కరాచీలో జరగనుంది. రెండు సెమీఫైనల్ మ్యాచులు కరాచీ, రావల్పిండిలో నిర్వహించనున్నారు. మార్చి 9న ఫైనల్ మ్యాచ్‌కు లాహోర్ ఆతిథ్యమివ్వనుంది.

## పాక్‌ను దెబ్బకొట్టింది 'బుమ్రా'నే

**న్యూఢిల్లీ :** 2024 వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్‌పై అసాధ్యమైన విజయాన్ని టీమ్‌ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా సుసాధ్యం చేశాడు. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ చేతుల్లో ఉన్న గేమ్‌ను బుమ్రా లాగేశాడు. కీలక వికెట్లు నేలకూల్చి పాకిస్థాన్ పతనాన్ని శాసించాడు. ఫలితంగా లో స్కోరింగ్ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గి ంది. నాలుగు ఓవర్ల కోటాలో (3/14) అద్భుతమైన గణాంకాలు నమోదు చేసి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. అయితే ఈ మ్యాచ్‌లోనే కాకుండా గ తేడాది జరిగిన వన్డే వరల్డ్‌కప్‌లోనూ బుమ్రా, పాకిస్థాన్‌ను తీవ్రంగా దెబ్బకొట్టాడు. ఆ మ్యాచ్‌లో డేంజరస్ మహ్మద్ రిజ్వాన్, షాదాబ్ ఖాన్‌ను పెవిలియన్ చే ర్చాడు. 7 ఓవర్లలో 19 పరుగులిచ్చి 2 వికెట్లు కూల్చాడు. ఇందులో 1 మెయిడెన్ ఉంది. దీంతో ఆ మ్యాచ్‌లోనూ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ బుమ్రాకే దక్కింది. ఇలా గత రెండు ఐసీసీ ఈవెంట్లలో పాక్‌ను బుమ్రానే తీవ్రంగా దెబ్బకొట్టాడు.

## గ్రూప్ - ఎ 'సూపర్ - 8'

### అవకాశాలు ఎలా ఉన్నాయంటే?



ఐసిసి టి20 వరల్డ్‌కప్‌లో మొత్తం 20 టీమ్‌లు నాలుగు గ్రూపులుగా తలపడుతున్నాయి. ఆయా గ్రూ పుల్లో టాప్ టూ పొ జిషన్స్‌లో నిలిచిన జట్లు సూ పర్ 8లోకి అడుగు పెడతాయి. టోర్నీకి ముందు గ్రూప్ ఎ నుంచి ఇండియా, పాకిస్థాన్ గ్రూప్ 8 చేరుతాయని అందరూ భావించారు. మిగతా మూడు యుఎస్ఎ, కెనడా, ఐర్లాండ్ వంటి చిన్న టీమ్‌లు కావడంతో భారత్, పాక్‌కు అడ్డు లేదనుకున్నారు. కానీ ఇప్పుడు పరి స్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టీమ్ ఇండియాతో పాకిస్థాన్ ఓడిపోయి, సూపర్ 8 అవకాశాలను మరింత క్లిష్టం చేసుకుంది. మరోవైపు యుఎస్ఎ వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచి, ఇండియాతోపాటు సూపర్ 8 రేసులో నిలిచింది. మిగిలిన రెండు మ్యాచుల్లోనూ పాక్ గెలిచినా, ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సిన పరి స్థితి నెలకొంది. గ్రూప్ 'ఎ'లో ఏ టీమ్‌లకు సూపర్ 8 అవకాశాలు ఉన్నా యంటే?

*** ఐర్లాండ్ :** తొలి రెండు మ్యాచుల్లో ఓడిపోయిన ఐర్లాండ్‌కు కూడా సూ పర్ 8 అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఐర్లాండ్ ఛాన్సెస్ మూడు టీ మ్‌ల మీద ఆధార పడి ఉన్నాయి. యుఎస్ఎ, కెనడా, పాక్‌ను దాటి ఐ ర్లాండ్ రావాలంటే కష్టమే. జూన్ 14న యూఎస్ఏ, 16న పాకిస్థాన్‌తో ఆడుతుంది. ఈ మ్యాచుల్లో ఒక్కటి ఓడినా టోర్నీ నుంచి బయటకు వెళ్తుంది.

*** పాకిస్థాన్ :** పాకిస్థాన్ వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిపోయింది. ఇంకా గెలుపు ఖాతా ఓపెన్ చేయలేదు. ఇప్పుడు మిగిలిన రెండు మ్యాచుల్లో భారీ విజయాలు అందుకుని, యూఎస్ఏ, కెనడా తమ మ్యాచుల్లో ఓడిపోతేనే పాక్‌కు సూపర్ 8 అవకాశాలు ఉంటాయి. జూన్ 11న కెనడా, 16న ఐర్లాండ్‌తో పాక్ తలపడనుంది. రెండూ గెలిస్తే పాక్ ఖాతాలో 4 పాయింట్లు ఉంటాయి. ఇందులో గెలిస్తే పాక్ ఖాతాలో 4 పాయింట్లు చేరతాయి. యూఎస్ఏ ఆడనున్న రెండు మ్యాచుల్లో ఒక్కటి గెలిచినా, పాక్ ఎలిమినేట్ అవుతుంది.

*** కెనడా :** మొదటి మ్యాచ్‌లో యూఎస్ఏతో ఓడిపోయిన కెనడా, రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై అద్భుత విజయం అందుకుంది. పాయింట్ల పట్టికలో ఒక విజయం, 2 పాయింట్లతో కెనడా మూడో స్థానంలో ఉంది. జూన్ 11న పాకిస్థాన్, జూన్ 15న భారత్‌తో ఆడుతుంది. ఈ రెండు మ్యాచుల్లో కెనడా మళ్లీ సంచలనం చేస్తే తప్ప విజయం దక్కే అవకాశం లేదు. కెనడా ఒక్క మ్యాచ్ గెలిచినా సూపర్ 8 రేసు మరింత ఆసక్తికరంగా మారుతుంది.

*** యుఎస్ఎ :** ఇప్పటి వరకు యూఎస్ఏ రెండు విజయాలు అందుకుంది. బలమైన పాకిస్థాన్‌ను ఓడించి ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత్‌తో బుధవారం మ్యాచ్ ఆడనుంది. చివరి మ్యాచ్‌లో జూన్ 14న ఐర్లాండ్‌ను ఢీకొంటుంది. రెండు మ్యాచ్‌లు యూఎస్ఏకు కష్టమైనవే. కానీ మరోసారి సంచలనం చేస్తే, సూపర్ 8కి చేరుతుంది. పాక్ ఎలిమినేట్ అవుతుంది.

*** టీమ్ ఇండియా :** ఇండియా వరుసగా రెండు మ్యాచ్‌లు ఐర్లాండ్, పాక్‌పై నెగ్గింది. జూన్ 12న యూఎస్ఏ, జూన్ 15న కెనడాతో తల పడనుంది. 4 పాయింట్లతో మెరుగైన రన్‌రేట్ 1.455తో గ్రూప్ ఏలో టా ప్ పొజిషన్‌లో ఉంది. సూపర్ 8కి చేరాలంటే ఇండియాకి ఒక్క విజయం చా లు. యూఎస్ఏ, కెనడాపై గెలవడం టీమ్ ఇండియాకి కష్టమేమీ కా దు. రెండు మ్యాచుల్లో భారత్ విజయం సాధిస్తే గ్రూప్ స్టేజ్‌లో టాప్ పొజిషన్‌లో ఉంటుంది.



రీల్

## సెన్సార్ పూర్తి 'శ్రీశ్రీశ్రీ రాజావారు'

శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్, సంపద హీరో హీరోయిన్లుగా ప్రముఖ దర్శకులు సతీష్ వేగేశ్న దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత చింతపల్లి రామారావు నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ శ్రీ శ్రీ శ్రీ రాజావారు. అన్ని కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యు ఎ సర్టిఫికెట్ పొందటంతో పాటు, సెన్సార్ సభ్యుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ నటించిన ఈ చిత్రంలో అన్ని కమర్షియల్ అంశాలు ఉన్నాయి. అలాగే మా దర్శకులు సతీష్ వేగేశ్న మంచి అభిరుచి ఉన్న దర్శకుడిగా పేరుంది. ఆయన ఈ చిత్రాన్ని రూపొందించిన విధానం ప్రతి ఒక్కరిని ఎంటర్టైన్ చేస్తుంది. అలాగే మా సినిమా ఇటీవలే సెన్సార్ సభ్యుల ప్రశంసలతో యు ఎ సర్టిఫికెట్ పొందడం సంతోషంగా వుంది. అన్ని హంగులతో మా చిత్రాన్ని త్వరలో విడుదల చేయనున్నాం అని అన్నారు. నార్నే నితిన్, సంపద, రావు రమేష్, నరేష్, రఘు కుంచె, ప్రవీణ్, రచ్చ రవి, సరయు, రమ్య, ప్రియ మాచిరాజు, భద్రం, ఆనంద్, జబర్దస్త్ నాగి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం కైలాష్ మీనన్, కెమెరా దాము నర్రావుల, ఎడిటర్ మధు, పాటలు శ్రీమణి, పబ్లిసిటీ డిజైనర్ ఈశ్వర్, పి ఆర్ ఓ బి. వీరబాబు, సమర్పణ రంగాపురం రాఘవేంద్ర.

## బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు శ్రీలీల



తక్కువ కాలంలోనే శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ తో టాలీవుడ్ లో హల్ చల్ చేసింది. ఆమె మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ మరియు బాలకృష్ణతో సహా అగ్ర తారలతో స్క్రీన్ స్పేస్ను పంచుకుంది. కొన్ని సినిమాల ఫలితాలు ఆమెకు అనుకూలంగా లేకపోయినా అది శ్రీలీల పై ఎలాంటి ప్రభావం చూపలేదు. శ్రీలీల త్వరలో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టనుందని బాలీవుడ్ మీడియా పేర్కొంది. కునాల్ దేశ్ముఖ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న దిలేర్ చిత్రంలో సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీఖాన్ సరసన శ్రీలీల నటించనున్నట్లు సమాచారం. దిలేర్ మేకర్స్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మినిమమ్ గ్యారెంటీ చిత్రాలను నిర్మించడంలో పేరుగాంచిన ప్రొడక్షన్ హౌస్ అయిన మాడాక్ ఫిలమ్స్ బ్యానర్ పై ఈ చిత్రంను నిర్మించనున్నారు. సర్జమీన్ తర్వాత ఇబ్రహీం అలీఖాన్ చేస్తున్న రెండవ ప్రాజెక్ట్ ఇది. ఆగస్ట్ 2024లో ప్రాజెక్ట్ షూటింగ్ తిరిగి ప్రారంభమవుతుంది.




## ది బర్త్‌డే బాయ్ గ్లింప్స్ విడుదల

ఇప్పుడు రొటీన్ కథలకు కాలం చెల్లింది. అందుకే ఇప్పుడు కొత్త వాళ్లు కొత్త కంటెంట్తో వైవిధ్యమైన అప్రోచ్తో సినిమాలు తీస్తూ కంటెంట్ ఈజ్ కింగ్ అని నిరూపిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అదే కోవలో మరో విభిన్నమైన ఎంటర్టైనర్ రాబోతుంది. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్ కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న చిత్రం ది బర్త్డే బాయ్. బొమ్మ బొరుసా పతాకంపై నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్ను శుక్రవారం విడుదల చేశారు మేకర్స్.. ఇద్దరూ ఫ్రెండ్స్ మాట్లాడుకుంటున్న ఫన్ని సంభాషణతో ఈ టైటిల్ గ్లింప్స్ ప్రారంభమై చిత్రంలో పాత్రలను పరిచయం చేస్తూ ఓపెన్ అవుతుంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఇదొక కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్టైన్ చేస్తుంది. ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్న నాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. ఈ సినిమా సహజత్వం కోసం సింక్ సౌండ్ వాడాం.

## సిక్కిం ముఖ్యమంత్రిగా తమాంగ్

### మరో 11 మంది మంత్రులు ప్రమాణస్వీకారం

**గ్యాంగ్‌టక్ :** సిక్కిం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రేమ్ సింగ్ తమాంగ్ సోమవారంనాడు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. 56 ఏళ్ళ వయసుగల తమాంగ్ వరుసగా రెండోసారి హిమాలయ ప్రాంత రాష్ట్రం సిక్కిం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సిక్కిం క్రాంతికారీ మోర్చా (ఎస్‌కెఎం) అధినేత తమాంగ్ తో సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్‌లోని పలిజోర్ స్టేడియంలో ప్రజల సమక్షంలో గవర్నర్ లక్ష్మ న్ ప్రసాద్ ఆచార్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతోపాటు మరో 11 మంది ఎంఎల్‌ఎలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో నలుగురు పాతవారు మంత్రులుగా తమ పదవులను తిరిగి కాపాడుకున్నారు. ముఖ్యమంత్రి తమాంగ్ సతీమణి క్రిష్టకుమారీ రాయ్ సహా నలుగురు మహిళలు ఎస్‌కెఎం పార్టీలో ఎం ఎల్ ఎలుగా విజయ సాధించారు. కానీ ఒక్క మహిళలకు కూడా మంత్రిపదవి ఇవ్వలేదు. తమాంగ్ అనుచరులు, అభిమానులు 30 వేలమంది ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. నేపాలీ భాషలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఆయన ప్రమాణస్వీకారోత్సవం జరిగిన స్టేడియం లౌడ్ స్పీకర్లతో, బాణ సంచా మోతలతో మోగిపోయింది. తమాంగ్‌తోపాటు సోనమ్ లామా, అరుణ్ కుమార్ ఉప్రేతీ, సందప్ లెప్చా, భీమ్ హంగ్ లింబూ, భోజ్ రాజ్ రాయ్, టి.జి.ధుంగెల్, పురాన్ కుమార్ గురంగ్, పింట్సో నాంగ్యాల్ లెప్చే, నార్ బహదూర్ దహల్, రాజు బాస్నెట్, షెరింగ్ థెడూప్ భూటియాలు తమాంగ్ వెంటే మంత్రివర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. సిక్కింలో ముఖ్యమంత్రితోపాటు మొత్తం మంత్రివర్గంలోకకి 12 కంటే ఎక్కువమందిని తీసుకోకూడదు. అరుణ్ కుమార్ ఉప్రేతీ, నార్ బ హదూర్ దహల్, రాజూ బాస్నెట్‌లు నేపాలీ భాషలో ప్రమాణ స్వీకారం చేయగా, మిగిలిన మంత్రులు అందరూ ఆంగ్లభాషలో ప్రమాణ స్వీకారం చేశారు. ఖాండాంగ్ సింగ్టోమ్ నుండి మొదటిసారి ఎం ఎల్ ఎ గా పోటీచేసి గెలిచిన నార్ బహదూర్ దహల్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

## వాయనాడ్‌కు రాహుల్ రాజీనామా?

### రేపు నియోజకవర్గంలో పర్యటన

**తిరువనంతపురం :** కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ ఈనెల 12వ తేదీన వాయనాడ్ నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఆయన రెండు నియోజకవర్గాల నుండి లోక్‌సభకు పోటీ చేసి రెండూచోట్లా గెలిచారు. వాయనాడ్ లోక్‌సభ స్థానాన్ని వాస్తవానికి భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) అభ్యర్థి అన్నీ రాజాకు కేటాయించారు. కానీ రాహుల్‌గాంధీ కూడా అక్కడి నుండి పోటీ చేశారు. 3,64,422 ఓట్ల తేడాతో అన్నీరాజాపై రాహుల్‌గాంధీ విజయం సాధించారు. రాయ్‌బరేలీ నుండి కూడా ఆయన భారీ మెజారిటీతో గెలిచారు. ఐతే రాహుల్‌గాంధీ వాయనాడ్ నియోజకవర్గానికి రాజీనామా చేస్తారన్న వార్తలు చక్కెర్లు కొడుతున్న తరుణంలో ఆయన బుధవారంనాడు వేనాడ్‌లో పర్యటిస్తున్నారు. వాస్తవానికి ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ బుధవారంనాడు కేరళ అసెంబ్లీకి నిరసన ప్రదర్శనకు పిలుపు ఇచ్చింది. రాహుల్‌గాంధీ పర్యటన దృష్టి ఈ ప్రదర్శనను వాయిదా వేశారు.

## కెనడాలో భారతీయ విద్యార్థి హత్య

**సర్రే :** కెనడాలో భారతీయ విద్యార్థిని హత్య చేశారు. పంజాబ్ లూథియానాకు చెందిన భారత విద్యార్థి యువరాజ్ గోయల్‌కు ఇటీవలనే కెనడాలో పూర్తిస్థాయి నివాసం ఉండేవిధంగా హక్కులు లభించాయి. ఆ హక్కులు లభించిన కొద్ది రోజులకే యువరాజ్ గోయల్ (28) కాల్పుల్లో హతుడయ్యాడు. 2019లో యువరాజ్ గోయల్ స్టూడెంట వీసాపై కెనడావెళ్ళాడు. కొద్ది రోజుల క్రితం ఆయనకు పూర్తిస్థాయీ నివాసహక్కులు కెనడాలో లభించాయి. యువరాజ్ గోయల్ కెనడాలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. పోలీసు రికార్డుల ప్రకారం యువరాజ్‌కు ఎలాంటి నేర చరిత్రా లేదు. అతడి హత్యకు గల కారణాలు మిస్టరీగా ఉన్నాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈనెల 6వ తేదీన ఉదయం 8.46 గంటలకు యురాజ్ గోయల్‌ను ఎవరో కాల్చి చంపారు. బ్రిటిష్ కొలంబియా సర్రేలోని 164వ వీధిలో ఉన్న 900 బ్లాక్‌లో ఈ హత్య జరిగింది. ఐతే నలుగురు యువకులను పోలీసులు అనుమానాస్పద ప్రాతిపదికపై అదుపులోకి తీసుకున్నారు.

## నా ప్రతిక్షణం దేశం కోసమేః మోదీ

### 140 కోట్ల ప్రజలు దైవ స్వరూపాలు



**న్యూఢిల్లీ :** ఇకమీదట ప్రధానమంత్రి కార్యాలయం దేశ వ్యవస్థకు సరికొత్త జవసత్వాలు సమకూర్చే ఒక ప్రేరణకర్తగా పనిచేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సోమవారంనాడు ప్రధానమంత్రి కార్యాలయంలో సిబ్బందిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. వరుసగా మూడవసారి ప్రధానమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన సిబ్బంతో సవేశం జరిపారు. పదేళ్ళ క్రితం నుండే ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఈ విధంగా ఒక ప్రేరణశక్తిగా ఉపయోగించడం ప్రారంభించామని ఆయన అన్నారు. ''దేశమే నా మొదటి ప్రాధాన్య (నేషన్ ఫస్ట్), వికసిత్ భారత్ ఒక్కటే నా ప్రేరణ'' అని చెబుతూ, ఇదే లక్ష్యాన్ని తాను సిబ్బంది నుండి ఆచరణలో కోరుకుంటున్నానని అన్నారు. ''నా ప్రతిక్షణం దేశం కోసమే'' అని మోదీ అన్నారు. తాను రోజులో ఇరవైనాలుగు గంటలూ పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారనీ, అందుకు అనుగుణంగా పనిచేస్తాననీ అన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన అభిమతమని మోదీ చెప్పారు. దేశంలో ఉన్న 140 కోట్లమంది ప్రజలు ఎల్లప్పుడూ తన ఆలోచనల్లో మెదలుతూ ఉంటారనీ, వారిని దైవ స్వరూపాలుగా తాను భావిస్తాననీ అన్నారు. తన బలాన్ని , శక్తిసామర్థ్యాలనూ కొత్త లక్ష్యాలకోసం తాను అంకితం చేస్తానని గడచిన మూడు నెలలుగా ప్రధానమంత్రి పలు సభల్లో చెబుతూ వచ్చారు. తాను దేశ ప్రజలను దైవ స్వరూపాలుగా భావించినందువల్లనే తనకు మూడోసారి కూడా ప్రధానమంత్రిగా ప్రజలు పట్టం కట్టారని ప్రమాణ స్వీకారం అనంతరం అధికార బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మోదీ చెప్పారు. ''ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఒక ప్రేరణకర్తగా అభివృద్ధి చేసేందుకు మేం ప్రయత్నిస్తాం, వ్యవస్థకు సరికొత్త స్ఫూర్తిని, శక్తిసామర్థ్యాలను సమకూర్చేందుకు ఒక ప్రధాన వనరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని తీర్చిదిద్దుతాం'' అని మోదీ చెప్పినట్లు ఒక అధికార ప్రకటన తెలియజేసింది. ఈ కృషిలో భాగస్వాములుగా ఉన్న వారికి తమ ఆలోచనలను, సమయాన్ని సద్వినియోగం చేయడానికి ఎలాంటి అడ్డంకులూ ఉండబోవని మోదీ స్పష్టం చేశారు. ఈ పనిలో భాగస్వామ్యమైన మా బృందంపై యావత్ దేశం పరిపూర్ణమైన విశ్వాసం ప్రకటించిందని ఆయన అన్నారు. వికసిత్ భారత్‌ను సాధించే ప్రయాణంలో భాగస్వాములైన తన బృందంలోని సభ్యులు అందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు, అభినందనలు తెలిజేశారు. ''ఈ ప్రపంచంలో ఏ ఇతర దేశం కూడా సాధించనన్ని, అధిరోహించనన్ని ఉన్నత లక్ష్యాలకు మన దేశాన్ని చేర్చాలి'' అని మోదీ పిఎంఓ సిబ్బంది సమావేశంలో చెప్పారు.

## ఒకరిద్దరు వ్యక్తుల చేతుల్లో అధికారం కేంద్రీకృతానికి చెక్

### ఎన్‌సిపి చీఫ్ శరద్ పవార్

**పుణె :** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఒకరిద్దరు వ్యక్తుల చేతిలో అధికారం కేంద్రీకృతం కావడానికి చెక్ పెట్టేందుకే ప్రజలు ఓట్లు వేశారని ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్ పవార్ అన్నారు. 543 మంది సభ్యులున్న లోక్‌సభలో నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడి(యు), ఎన్ చంద్రబాబు నాయుడుకు చెందిన తెలుగుదేశం పార్టీ, ఇతర మిత్రపక్షాల మద్దతు లభించకపోతే అధికార బిజెపికి 272 మెజారిటీ మార్కును సాధించడం కష్టసాధ్యమయ్యేదన్నారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పవార్ పార్టీ కార్యకర్తలను ఉద్బోధించారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో అధికారం తమ చేతుల్లోకి వస్తుందని పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమిలో భాగంగా మహారాష్ట్ర నుంచి పోటీ చేసిన 10 లోక్‌సభ స్థానాలకు గాను 8 స్థానాలను ఎన్‌సిపి గెల్చుకుంది. బిజెపి సొంతంగా మెజారిటీ సాధించలేనప్పటికీ, ఆ పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 543 సీట్లకు గాను 293 సీట్లు సాధించింది. కాగా, సోమవారం పార్టీ కార్యాలయంలో 25వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్న సందర్భంగా ఎన్‌సిపి (శరద్‌చంద్ర పవార్) కార్యకర్తలను ఉద్దేశించి పవార్ ప్రసంగించారు. నేడు దేశం భిన్నమైన పరిస్థితిని ఎదుర్కొంటుందన్నారు. ప్రభుత్వ పగ్గాలు (ప్రధాని) నరేంద్ర మోడీ చేతిలో ఉన్నాయి, కానీ ఎన్నికల ఫలితాలను చూస్తుంటే, ప్రజలను అంత సలభం కాదన్నారు. ఐదేళ్ల క్రితం బిజెపి గెలిచిన సీట్లతో పోలిస్తే, ఆ సంఖ్య, బలం ఈసారి తగ్గిందని, పార్లమెంట్‌లో మెజారిటీ తగ్గిపో యిందన్నారు. జెడి(యు), టిడిపి, ఇతర మిత్రపక్షాల మద్దతు వారికి లభించకపోతే, మెజారిటీ మార్క్ సాధించడం కష్టమయ్యేదని మాజీ కేంద్ర మంత్రి అన్నారు. గత ఐదేళ్లలో కేవలం ఒకరిద్దరు మాత్రమే తమ ఇష్టానుసారంగా ప్రభుత్వాన్ని నడిపారని, దేశం గురించి విశాల దృక్పథంతో ఆలోచించలేదని, అధికార కేంద్రీకరణకు పెద్దపీట వేయలేదని అన్నారు. అయితే అదృష్టవశాత్తూ, దేశంలోని ప్రజలు, రాబోయే పరిస్థితులను ఊహించి, ఒకరిద్దరు వ్యక్తుల చేతుల్లో అధికారానికి చెక్ పెట్టే విధంగా ఓటు వేశారు. పూర్తి అధికార వికేంద్రీకరణ జరగనప్పటికీ, అధికార వికేంద్రీకరణ మార్గంలో వెళ్లే పరిపాలనను కలిగి ఉండే ప్రక్రియ ప్రారంభమైందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అన్నారు. ఇదిలా ఉండగా, కుమార్తె, బారామతి ఎన్‌సిపి (ఎస్‌పి) ఎంపి సుప్రియా సూలే, ఇతర నాయకులు, కార్యకర్తల సమక్షంలో పవార్ పార్టీ జెండాను ఎగురవేశారు. గత 25 ఏళ్లలో తాము పార్టీ సిద్ధాంతాలను వ్యాప్తి చేయడానికి పనిచేశామని, తమశక్తి కొద్దీ పార్టీని ముందుకు తీసుకెళ్తామని ఎన్‌సిపి వ్యవస్థాపకుడు చెప్పారు. ఇప్పుడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం అందరి సమష్టి బాధ్యత అని, తద్వారా ఎన్నికల ఫలితాల తర్వాత అధికారం తమ చేతుల్లోకి వస్తుందన్నారు. పవార్ 1999లో కాంగ్రెస్ నుంచి విడిపోయి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి)ని స్థాపించారు.

కేంద్ర స్త్రీ, శిశు శాఖ సహాయమంత్రిగా

## జార్ఖండ్ బిజెపి నేత అన్నపూర్ణాదేవి

**న్యూఢిల్లీ :** జార్ఖండ్ రాష్ట్ర బిజెపి నాయకురాలు అన్నపూర్ణాదేవికి కేంద్రమంత్రివర్గంలో చోటు ఇచ్చారు. ఆమెను కేంద్ర స్త్రీ శిశు అభివృద్ధిశాఖ సహాయ మంత్రిగా నియమించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ వరుసగా మూడవసారి అధికారం చేపట్టాక కొత్తగా ఆమె నియామకం జరిగింది. మొన్న ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో అన్నపూర్ణావి మధ్యప్రదేశ్‌లోని ధార్ షెడ్యూల్డు తెగల రిజర్వుడు నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచారు. ఆదివారంనాడు కేంద్రమంత్రిగా పదవీ ప్రమాణం చేశారు. ఉమ్మడి బీహార్ రాష్ట్రంలోని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) మంత్రివర్గంలో గనులు, భూగర్భశాఖాసహాయమంత్రిగా ఆమె పనిచేశారు. మహిళల వివాహ వయసు పెరుగుదల, స్త్రీలలో పోషకాహార లోపం, మహిళా భద్రత వంటి సవాళ్ళు ఎదురైన తరుణంలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టారు. 1998లో అన్నపూర్ణాదేవి తన రాజకీయ జీవితం ప్రారంభించారు. 2005 నుండీ 2014 వరకు ఆమె జార్ఖండ్ శాసనసభలో సభ్యురాలుగా ఉన్నారు. 2012లో క్యాబినెట్ ర్యాంక్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. జలవనరులు, మహిళా శిశు సంక్షేమశాఖ, రిజిస్ట్రేషన్ శాఖలలో ఆమె బాధ్యతలు నిర్వహించారు. 2019 లోక్‌సభ ఎన్నికలు ప్రారంభం అవుతాయనగా ఆమె బిజెపిలో చేరారు. బిజెపి తరపున కోడెర్మా నియోజకవర్గం నుండీ పోటీ చేశారు. జార్ఖండ్ వికాస్ మోర్చా (ప్రజాతాంత్రిక్)కు చెందిన బాబులాల్ మరాండీని ఆమె ఓడించారు. సుమారు 4.55 లక్షల ఓట్ల తేడాతో లోక్‌సభ ఎన్నికల్లో మరాండీన ఓడించారు అన్నపూర్ణాదేవి. ఇప్పుడు తాజాగా 18వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కోడెర్మా నుండి సిపిఐ(ఎంఎల్) అభ్యర్థి వినోద్ కుమార్ సింగ్‌ను 3.77 లక్షల ఓట్ల తేడాతో ఓడించారు. కోడెర్మలోని మైకా బెల్ట్‌లో అన్నపూర్ణాదేవికి ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ఆమె జార్ఖండ్ రాష్ట్రం మొత్తంమీద తన ప్రభావం చూపించారు. అన్నపూర్ణాదేవి ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్‌కు ఒకప్పుడు పార్టీలో ఎంతో సన్నిహిత సహాయకురాలుగా ఉండేవారు. అప్పుడే ఆమెను 2021 జులై 7న కేంద్రమంత్రివర్గంలో విద్యాశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పుడు మోదీ హ్యాట్రిక్ సమయంలో ఆమెకు బిజెపి పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ కేంద్రమంత్రి పదవిని ఇచ్చింది. ఎందుకంటే ఈ ఏడాది చివరిలో జార్ఖండ్ అసెంబ్లీకి జరిగే అత్యంత కీలకమైన ఎన్నికల్లో ఓబిసి ఓట్ బ్యాంకును బిజెపి కైవసం చేసుకోవాలని గట్టిపట్టుదలతో ఉంది.

## బల్గేరియా ఎన్నికల్లో మళ్ళీ అదే అనిశ్చితి?

### మూడేళ్ళలో ఆరుసార్లు ఎన్నికలు : ఇప్పుడు కూడా..

**సోఫియా :** బల్గేరియా జాతీయ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మళ్ళీ యథాతథ పరిస్థితి నెలకుంది. ఏ రాజకీయపార్టీకి సరైన మెజారిటీ రాలేదు. యూరోపియన్ యూనియన్ ఎన్నికల్లో తుది దశ పోలింగ్ ప్రక్రియ పూర్తయిన జూన్ 9 వ తేదీనే బల్గేరియా జాతీయ అసెంబ్లీకి కూడా ఎన్నికల పోలింగ్ జరిగింది. దేశ జాతీయ అసెంబ్లీకి, యూరోయిన్ యూనియన్‌కు జరిగిన ఎన్నికల్లో ఇప్పటివరకూ ఎక్కువస్థానాలతో ఏకైక పార్టీగా ఉన్న మితవాద (సెంటర్ రైట్) జిఇఆర్‌బి పార్టీయే ఓట్ల లెక్కింపులో ఆధిక్యంలో ఉంది. 65 శాతం లెక్కింపపు పూర్తయ్యే సరికి మితవాదపార్టీ 23.7 శాతం ఓట్లు సాధించి ఆధిక్యంలో ఉందది. ఐతే ఈ పార్టీకి అధికారం చెలాయించడానిక మరో ఇద్దరు భాగస్వామ పార్టీలతో కూటమి కట్టాల్సిన పరిస్థితి ఉంది. ఐతే ఈసారి కూడా అనిశ్చితే ఉందనీ, ఈ ఏడాది చివరిలో మరోసారి జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఓటర్లు ఎన్నికల పట్ల ఆసక్తి చూపించడలేదు. వారు నిరాసక్తితో ఉన్నారు. ఈ ఏడాది మార్చి నెలలో బల్గేరియాలో కూటమి ప్రభుత్వం కుప్పకూలింది. ఆ తర్వాత ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎవరికీ సాధ్యం కాకపోవడంతో మళ్ళీ దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ విధంగా గడచిన మూడు సంవత్సరాలలో ఇప్పటికి మూడుసార్లు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుత పార్లమెంటుకు నిర్ణీత ప్రకారం 2027 జూన్ 12 లోపు ఎన్నికలు జరగాల్సి ఉండగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు రాజకీయపార్టీలు నానా తంటాలు పడినప్పటికీ ఏ పార్టీలమధ్యా భావసారూప్యత ఏర్పడలేదు. 2020లో దేశంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ప్రదర్శనలు జరిపారు. అప్పటినుండీ దేశంలో రాజకీయ అస్థిరత్వం కొనసాగుతున్నది. 240 స్థానాలున్న బల్గేరియా జాతీయ అసెంబ్లీలో ఏ రాజకీయపార్టీ అయినా అధికారం చేపట్టాలంటే 121 సీట్లు సంపాదించుకోవాలి. మొన్నటివరకూ ఏకైక పెద్ద పార్టీగా ఉన్న బోయ్‌కో బోరిసోవ్ నాయకత్వానగల జిఇఆర్‌బి–ఎస్‌డిఎస్ పార్టీకి 69 స్థానాలు ఉండగా, కిరిల్ పెట్కోవ్ నాయకత్వానగల పిపి–డిబి పార్టీకి 64 స్థానాలు వచ్చాయి. రివైవల్ 37, డిపిఎస్ 36, బిఎస్‌పిజెడ్‌పి 23, ఐటిఎన్ 11 స్థానాలూ గెలుచుకున్నాయి.